
APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక
neelagirivartha@gmail.com

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | గురువారం | 20-02-2025 | సంపుటి : 15 | సంచిక : 212 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి



హైదరాబాద్‌లో అందాల పోటీలు 2లో



కేంద్రం నిధుల వరద 2లో

## ఆ వ్యక్తి ఎందుకొచ్చినట్టు?



- కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో అనుమానాస్పద వ్యక్తి ప్రత్యక్షం
- సీఎం రేవంత్ మీటింగ్‌లో ఉండగా మూడుసార్లు ప్రదక్షిణలు
- అతను ఏ ఉద్దేశంతో లోపలికి, బయటకు తిరిగాడో?
- జ్ఞానసాయి ప్రసాద్‌గా గుర్తించిన పోలీసులు, దర్యాప్తు ప్రారంభం
- బంజారాహిల్స్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో భద్రతా లోపాలు

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రతలో లోపాలు బయటపడ్డాయి. బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్ లో రేవంత్ బుధవారం సమీక్ష నిర్వహించిన సమయంలో భద్రతాలోపాలు స్పష్టంగా బయటపడ్డాయి. ముఖ్యమంత్రి వస్తున్నారంటే సహజంగా రోడ్డుతో పాటు సెంటర్ నాలుగువైపులా హెవీ సెక్యూరిటీ ఉంటుంది.



సెంటర్ బయట సెక్యూరిటీ ఎక్కువగానే ఉంది. కానీ సెంటర్ లోపల భద్రతా విషయమే ఉత్త డొల్ల అని బయటపడింది. రేవంత్ నిర్వహిస్తున్న సమీక్షలోకి గుర్తుతెలియని వ్యక్తి ఒకసారి కాదు మూడుసార్లు వెళ్ళాడు. ఒకవైపు సమీక్ష జరుగుతుండగనే ఆ వ్యక్తి లోపలికి బయటకు మూడుసార్లు తిరిగాడు. కొంతసేపటి తర్వాత సమీక్ష జరుగుతున్న సెంటర్ కాంపౌండ్‌లో అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని పోలీసులు గుర్తించారు. అతన్ని నిలదీస్తే తాను టాస్క్‌ఫోర్స్ కానిస్టేబుల్ అని బదులిచ్చాడు. సీఎం సెక్యూరిటీ డ్యూటీలో ఉన్నట్లు కూడా చెప్పాడు. సదరు వ్యక్తి తాను టాస్క్ ఫోర్స్

మిగతా 2వ పేజీలో...



## వందశాతం మళ్లీ మనదే అధికారం

- అన్నిరంగాల్లో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం
- కాంగ్రెస్ వ్యతిరేకతను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- పార్టీ సభ్యత్వ నమోదు, ప్లీనరీపై చర్చ
- బిఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశంలో కెసిఆర్

**హైదరాబాద్- నీలగిరివార్త :**
తెలంగాణలో మళ్లీ వందశాతం అధికారంలోకి వస్తామని బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు ధీమా వ్యక్తం చేశారు. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడంపై ఇక దృష్టి పెడతానని కేసీఆర్ అన్నారు. బుధవారం ఉదయం బిఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశంలో కెసిఆర్ మాట్లాడుతూ .. ఏప్రిల్ 10 నుంచి 27 వరకు పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉంటుందని ప్రకటించారు. ఏప్రిల్ 27న భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నామన్నారు. అక్టోబర్, నవంబర్‌లో పార్టీ అధ్యక్ష ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం కేసీఆర్ అధ్యక్షతన తెలంగాణ భవన్‌లో జరిగింది. భేటీలో బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ వేడుకలపై కార్యక్రమాల నిర్వహణపై, సభ్యత్వ నమోదు, సంస్థాగత కమిటీలు, ప్లీనరి అంశాలపై నేతలతో కేసీఆర్ చర్చించి.. శ్రేణులకు పలు అంశాలపై దిశానిర్దేశం చేసారు. ఈ సందర్భంగా పార్టీ ఆవిర్భావం మొదలు ఇప్పటి వరకు సుదీర్ఘ ప్రస్థానాన్ని పార్టీ నేతలకు గుర్తు చేశారు. ఉద్యమం, తెలంగాణ అభివృద్ధి కోసం చేసిన కృషిని వివరించారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని.. ప్రజల కోసం పోరాటం చేయాలని శ్రేణులకు కేసీఆర్ పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ మాత్రమే తెలంగాణ కోసం పోరాడగలదని స్పష్టం చేశారు. ప్రజల కష్టాలు బీఆర్ఎస్‌కు మాత్రమే తెలుసునన్నారు. వందశాతం మళ్లీ అధికారంలోకి వస్తామని చెప్పారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ కాంగ్రెస్ పాలనలో

మిగతా 2వ పేజీలో...

### ఏప్రిల్ 27న పెద్ద సభ!

- ప్రజా ఉత్సవంగా బిఆర్ఎస్ రజతోత్సవం
- ఏడాది పొడవునా కార్యక్రమాల నిర్వహణ


భారాస రజతోత్సవం.. ప్రజా ఉత్సవంగా జరపాలని నిర్ణయించినట్టు ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. ఏడాది పాటు ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని అన్నారు. కాంగ్రెస్ అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక పాలనను తిప్పికొడతామని అన్నారు. తెలంగాణ భవన్‌లో అధినేత కేసీఆర్ అధ్యక్షతన పార్టీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం జరిగింది. అనంతరం కేటీఆర్

మిగతా 2వ పేజీలో...

## మరో ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు పోల్స్

- కాంగ్రెస్‌లో నెలకొన్న భారీ పోటీ!
- నాలుగు సీట్ల కోసం 40 మంది ఆశ
- ఓసీ నేతల లిస్టు పెద్దగా ఉన్న నేపథ్యం

**బ్యూరో ఛీఫ్ - నీలగిరివార్త :**
తెలంగాణలో మరో ఎన్నికకు రంగం సిద్ధవ-ువుతోంది. మార్చి 29వ తేదీ నాటికి అయిదు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ అవుతాయి. రాజకీయ పార్టీలకు ప్రస్తుతమున్న ఎమ్మెల్యేల బలాన్ని బట్టి ఈ ఎమ్మెల్సీ స్థానాలు దక్కుతాయి. ఈ ఐదు ఎమ్మెల్సీ స్థానాల్లో నాలుగు కాంగ్రెస్, దాని మిత్రపక్షాలకు దక్కే అవకాశం ఉంది. ఒకవేళ తమకు కూడా ఎమ్మెల్సీ ఇవ్వాలని ఎంఐఎం అడిగితే కాంగ్రెస్‌కు మూడు మాత్రమే దక్కుతాయి. బీఆర్ఎస్ పార్టీకి ఒక ఎమ్మెల్సీ స్థానం దక్కే ఛాన్స్ ఉంది. తమ కోటాలోని నాలుగు ఎమ్మెల్సీ స్థానాలను ఎస్సీ, బీసీ, మైనార్టీ, ఓసీ వర్గాలకు కేటాయించాలని కాంగ్రెస్ భావిస్తోంది. బీసీ నేతలు తమ వర్గానికి రెండు సీట్లు ఇస్తారనే





ఆశలు పెట్టుకున్నారు. నాలుగు సీట్ల కోసం కాంగ్రెస్ నుంచి ఏకంగా 40 మంది పోటీ పడుతున్నట్లు తెలుస్తోంది. వీరిలో పలువురు తెలంగాణ కాంగ్రెస్ ఇంఛార్జి మీనాక్షి నటరాజన్‌ను కలవనున్నట్లు తెలుస్తోంది. మరికొందరు నేరుగా ఢిల్లీకి వెళ్లి కాంగ్రెస్ హైకమాండ్ పెద్దలతో సమావేశం కావాలని అనుకుంటున్నారు.

**ఏ వర్గం నుంచి ఎవరెవరు?**
కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్సీ స్థానాన్ని ఆశిస్తున్న ఓసీ నేతల లిస్టు పెద్దగానే ఉంది. ఇందులో వేం నరేందర్‌రెడ్డి, టి. జగ్గారెడ్డి,

మిగతా 2వ పేజీలో...



## సీఈసీగా జ్ఞానేశ్‌కుమార్


**బాధ్యతలు స్వీకరించిన భారత ఎన్నికల అధికారి**

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**
భారత 26వ ప్రధాన ఎన్నికల కమిషనర్(సిఈసి)గా జ్ఞానేష్ కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. మార్చి 2024 నుండి ఎన్నికల కమిషనర్‌గా ఉన్న ఆయన సోమవారం నాడు సిఈసిగా పదోన్నతి పొందారు. మంగళవారం పదవీ

మిగతా 2వ పేజీలో...

## మరోమారు ఢిల్లీకి చంద్రబాబు

- నేటి ఢిల్లీ సిఎం ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరు
- పనిలోపనిగా పలువురు కేంద్రమంత్రులతో భేటీ
- రాష్ట్రానికి సంబంధించి పలు అంశాలపై చర్చ



**అమరావతి- నీలగిరివార్త :**
ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరోమారు ఢిల్లీ వెళుతున్నారు. గురువారం ఢిల్లీ కొత్త ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి చంద్రబాబు నాయుడు హాజరు కానున్నారు. ఈ నేపథ్యంలో రాత్రికిఢిల్లీ చేరుకోనున్న ముఖ్యమంత్రి.. అక్కడ కేంద్ర మంత్రులతో కీలక భేటీలు నిర్వహించనున్నారు. ఈ భేటీలలో హోంమంత్రి అమిత్ షా, కేంద్ర జల శక్తి మంత్రి సీఆర్ పాటిల్, కేంద్ర వ్యవసాయ శాఖా మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌లతో చంద్రబాబు భేటీ అయ్యే ఛాన్సుంది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హోంమంత్రి అమిత్ షాతో ప్రత్యేకంగా భేటీ కానున్నారు. ఈ భేటీలో రాష్ట్రానికి సంబంధించి పలు ప్రాజెక్టులపై, అలాగే ఇతర సాయంపై చర్చించనున్నారు. ముఖ్యంగా రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి కేంద్ర సహాయం పొందేందుకు ఈ భేటీ ఎంతో కీలకంగా మా-రనుంది. రాష్ట్రంలో జరుగుతున్న పలు ప్రాజెక్టులను వేగవంతంగా అమలు చేసేందుకు నిధుల విడుదల చేయాలని అమిత్ షాతో ముఖ్యమంత్రి సమాలోచనలు చేయనున్నారు. దీంతోపాటు ప్రతిష్టాత్మక పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి

మిగతా 2వ పేజీలో...

## మిర్చి రైతులను పట్టించుకోని బాబు

- కూటమి ప్రభుత్వంలో రైతుల బతుకు ఆగం
- ప్రభుత్వ నిర్లక్ష్యంతో కష్టాలు పడుతున్న రైతులు
- మా హయాంలో గిట్టుబాటు ధరలతో రైతులను ఆదుకున్నాం
- పెట్టుబడి సాయం లేదు.. సున్నా వడ్డీ రావడం లేదు
- గుంటూరు మిర్చియార్డును సందర్శించిన జగన్
- ప్రభుత్వ తీరుపై ఘాటు విమర్శలు చేసిన మాజీ సిఎం

**గుంటూరు- నీలగిరివార్త :**
ఏపీలో ఏ ఒక్క రైతూ సంతోషంగా లేదని, ఈ దీనస్థితికి కూటమి ప్రభుత్వమే కారణమని వైఎసా-ర్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. కూటమి ప్రభుత్వ



నిర్లక్ష్యంతో రైతులు చాలా కష్టాలు పడుతున్నారు. ఏ ఒక్క రైతూ సంతోషంగా లేడు. ఏ పంటకూ గిట్టుబాటు లేకుండా పోయింది. దీంతో రైతులు బతికే పరిస్థితి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం గుంటూరు మిర్చి రైతులకు సంఘీభావం తెలిపిన ఆయన.. అనంతరం మీడియాతో మాట్లాడారు. గతంతో వైఎస్సార్‌సీపీ పాలనలో రైతులకు చేసిన మేలును వివరించిన ఆయన.. ఈ కూటమి ప్రభుత్వం రైతుల పాలిట శాపంగా మారిందని మండిపడ్డారు. మా హయాంలో.. రైతులు నష్టపోకుండా గిట్టుబాటు ధర కల్పించాం. రూ.21 వేల నుంచి రూ. 27 వేల దాకా వచ్చేది. పెట్టుబడి సాయం చేసి రైతులకు అండగా నిలిచాం. వైఎస్సార్‌సీపీ హయాంలో రైతే రాజు. కానీ, కూటమి ప్రభుత్వం రైతును దగా చేసింది. ఈ ప్రభుత్వం పెట్టుబడి సాయం సాయం ఇవ్వలేదు. రైతులకు సున్నా వడ్డీ రాని పరిస్థితి నెలకొంది. గతంలో కల్తీ విత్తనాలు అమ్మితే భయపడేవారు. ఇప్పుడు సర్కారే దగ్గరుండి కల్తీ విత్తనాలు అమ్మిస్తోంది. ప్రైవేటు డీలర్లు 500 ఎక్కువ ధరకు ఎరువులు అమ్ముతున్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు లభించడం

మిగతా 2వ పేజీలో...



### రేవంత్‌కు ఎంత జరిమానా వేసిన తప్పులేదు

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజం
- హోటల్ మూసివేయడంపై మండిపాటు
- ప్రతీది గుర్తు పెట్టుకుంటున్నట్లు మాజీ మంత్రి వెల్లడి

2లో



### కేసీఆర్‌వి పగటి కలలు!

- మళ్లీ అధికారంలోకి రావడం కల్ల
- మంత్రి పొంగులేటి విమర్శలు

2లో

## ఢిల్లీ సిఎంపై వీడిన ఉత్కంఠ

- రేఖాగుప్తాను ఎంపిక చేసిన బిజెపి
- ఆమోదించిన బిజెపి శాసనసభా పక్షం
- ప్రధాని మోడీ అధ్యక్షతన బిజెపి భేటీలో నిర్ణయం
- నేడు రామ్‌లీలా మైదానంలో సిఎంగా రేఖాగుప్తా ప్రమాణం
- ప్రమాణ కార్యక్రమానికి హాజరవుతున్న ఎన్‌డిఎ పక్ష నేతలు

**న్యూఢిల్లీ - నీలగిరివార్త :**
ఢిల్లీ సీఎం ఎవరనే ఉత్కంఠకు తెరపడింది. షాలీమార్ బాగ్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన రేఖా గుప్తాను బీజేపీ ఎమ్మెల్యేలు సీఎంగా ఎన్నుకున్నారు. రామ్‌లీలా మైదానంలో జరిగే కార్యక్రమంలో ఆమె ఢిల్లీ సీఎంగా ప్రమాణస్వీకా



రం చేస్తారు. ముందునుంచీ ఆమె పేరుపైనే ప్రధాని మోడీ,అమిత్ షాలు మొగ్గు చూపారు. విద్యార్థి దశ నుంచి బిజెపి రాజకీయాలతో పెనవే-సుకున్న రేఖాగుప్తాను బిజెపి అధిష్టానం గుర్తించి సిఎం పీఠంపై కూర్చోబెట్టింది. ఢిల్లీ ఎన్నికలు 5న జరగగా ఫిబ్రవరి8వ తేదీన ఫలితాలు వెల్లడైనప్పటినుంచి ఢిల్లీ సీఎంగా బీజేపీ ఎవరిని ఎంపిక చేస్తుందనే ఉత్కంఠ కొనసాగుతూ వచ్చింది.ఈ క్రమంలో బుధవారం సమావేశమైన బీజేపీ శాసనసభ పక్షం సీఎం అభ్యర్థిని ఎన్నుకుంది. రేఖాను ఎంపిక చేసినట్లు ప్రకటించారు. గురువారం రామ్‌లీలా మైదానంలో జరిగే ప్రమాణస్వీకార కార్యక్రమానికి ప్రధాని మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాతో పాటు ఎన్డీయే పాలిత రాష్ట్రాల సీఎంలు హాజ-రవుతారు. ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు ఢిల్లీ సీఎం ప్రమాణ

మిగతా 2వ పేజీలో...

## బీఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్

- బీఆర్ఎస్‌కు పట్టిన గతే కాంగ్రెస్‌కు
- ఎంపీ ఈటల రాజేందర్ విమర్శలు

**హైదరాబాద్- నీలగిరివార్త :**
కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కేసీఆర్ బాటలోనే నడుస్తోందని ఎంపీ ఈటల రాజేందర్ మండిపడ్డారు. ఇలాగే చేస్తే కేసీఆర్‌కు పట్టిన గతే కాంగ్రెస్‌కు కూడా పడుతుందని హెచ్చరించారు. బుధవారం మీడియాతో మాట్లాడిన ఈటెల రాజేందర్.. తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థలను కేసీఆర్ భ్రష్టు పట్టించారని విమర్శించారు. అదే తరహాలో కాంగ్రెస్ నడుస్తోందన్నారు. బీఆర్ఎస్‌కు పట్టిన గతే కాంగ్రెస్ పార్టీకి పడుతుందని వ్యాఖ్యానించారు. పార్లమెంట్ చట్టం ప్రకారం భూ నిర్వాసితులకు 3 రెట్లు అధికంగా పరిహారం ఇవ్వాల్సి ఉంటుందని.. కానీ, ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఈటల ఆరోపించారు. జాతీయ



రహదారుల కోసం సేకరించే భూములను రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని.. కేంద్రం డబ్బులు చెల్లిస్తుందని ఈటల రాజేందర్ తెలిపారు. గ్రీన్ ఫిల్డ్ భూ సేకరణలో రైతులు తీవ్రంగా

మిగతా 2వ పేజీలో...

# తెలంగాణ భవన్‌లో గులాబీల గుబాళింపు

- కేసీఆర్‌ను చూసేందుకు ఎగబడిన కార్యకర్తలు
- సీఎం కేసీఆర్ అంటూ పెద్ద పెట్టున నినాదాలు
- దండం పెడతా గోల ఆపండి అన్నా మారని పరిస్థితి
- చివరకు గులాబీ శ్రేణులపై బీఆర్ఎస్ బాస్ గుస్సా



**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ పార్టీ శ్రేణు లపై అసహనం ప్రదర్శించారు. ఏడునెలల సుధీర్ఘ విరామం తర్వాత ఆయన పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. పార్టీ స్థాపించి 25వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా నిర్వహించాల్సిన కార్యక్రమాలపై నేడు నేతలతో తెలంగాణ భవన్ లో చర్చించారు. కాగా కేసీఆర్ తెలంగాణ భవన్ కి వస్తా రని ముందుగానే తెలియడంతో బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకున్నారు. ఆయనను చూసేందుకు కార్యకర్తలు, అభిమానులు ఎగబడటం తో తోపులాట జరిగింది. అలాగే సీఎం కేసీఆర్, కేసీఆర్ సీఎం అని భారీ ఎత్తున నినాదాలు చేయ డంతో కేసీఆర్ ఒకింత అసహనానికి గురయ్యారు. మీకు దండంపెడతాను, గోల ఆపండి రా బాబు అని కార్యకర్తలకు విన్నవించినా పరిస్థితి సద్దుమణగ లేదు. తోపులాట మధ్యలోనే సెక్యూరిటీ సహాయంతో ఆయన పార్టీ ఆఫీసులోకి అడుగు పెట్టారు. అయితే నేడు జరగనున్న కీలక సమావేశంలో పార్టీ సంస్థాగత నిర్మాణం, సభ్యత్వ నమోదు, భారీ బహిరంగ సభ తదితర అంశాలపై చర్చించి నిర్ణయం తీసుకొన్నారు. అదే విధంగా ప్రభుత్వ ప్రజావ్యతిరేక కార్యక్రమాలపై చేపట్టాల్సిన కార్యక్రమాలపై నాయకులకు, శ్రేణులకు కేసీఆర్ దిశా నిర్దేశం చేశారు.

# రేవంత్‌కు ఎంత జరిమానా వేసిన తప్పులేదు

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజం
- హోటల్ మూసివేయడంపై మండిపాటు
- ప్రతీది గుర్తు పెట్టుకుంటున్నట్లు వెల్లడి



**హైదరాబాద్- నీలగిరివార్త :**
సింగపూర్ పార్లమెంట్‌లో రెండు అబద్ధాలు చెప్పిన ఎంపీకి 14వేల డాలర్ల జరిమానా విధించిన విషయాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రస్తావించారు. మరి కాళేశ్వరం గురించి, రాష్ట్ర అప్పుల గురించి, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి, రైతు రుణమాఫీ గురించి, రైతు బంధు గురించి, నాలుగు వేల పింఛన్లు అని, మహిళలకు రూ.2500 అని.. ఇలా 420 అబద్ధాలు చెప్పిన ముసలి నక్క కాంగ్రెస్ పార్టీకి, రేవంత్ రెడ్డికి 4.20 లక్ష కోట్ల జరిమానా వేసిన తప్పులేదని విమర్శించారు. పార్లమెంటరీ కమిటీ ముందు అబద్ధాలు చెప్పినందుకు భారత సంతతికి చెందిన సింగపూర్ ఎంపీ ప్రీతమ్ సింగ్ (48)కి అక్కడి కోర్టు జరిమానా విధించింది. ఒక్కో అబద్ధానికి రూ.7వేల సింగపూర్ డాలర్ల చొప్పున.. రెండు అబద్ధాలకు 14వేల సింగపూర్ డాలర్లను కట్టాలని ఆదేశించింది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కక్షపూరిత రాజకీయాలకు పాల్పడతుందని, మొన్న కేసీఆర్ జన్మదినోత్సవం సందర్భంగా స్వీట్లు పంచినందుకు టీచర్‌ను సస్పెండ్ చేశారని, ఇప్పుడు నా ఫొటో పెట్టుకున్నందుకు టీ హోటల్‌నే మూసివేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ప్రతీది గుర్తుపెట్టుకుంటున్నానని.. ఎవర్నీ వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఇదే మాట మీద ఉంటానని మీకు మాట ఇస్తున్నానని స్పష్టం చేశారు. ఈ మేరకు టీ షాపు యజమాని బత్తుల శ్రీనివాస్ ఆవేదనతో మాట్లాడుతున్న ఒక వీడియోను షేర్ చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి చెందిన బత్తుల శ్రీనివాస్ బతుకమ్మ ఘాట్ వద్ద గత నాలుగేళ్లుగా 'కేటీఆర్ టీ స్టాల్' నడిపిస్తున్నాడు. హోటల్ బోర్డుపై కూడా కేటీఆర్ ఫొటో పెట్టుకున్నారు. ఇది గమనించిన సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆ హోటల్‌ను మూసేయించారు. అసలు ఆ టీ స్టాల్‌కు ట్రేడ్ లైసెన్స్ ఉందా? లేకుంటే హోటల్‌ను సీజ్ చేయండి అంటూ మున్సిపల్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కలెక్టర్ హుకుంతో వెంటనే రంగంలోకి దిగిన మున్సిపల్ సిబ్బంది టీ స్టాల్‌ను బలవంతంగా మూసివేయించారు.

# ఆ వ్యక్తి ఎందుకొచ్చినట్టు?

మొదటిపేజీ తరువాయి..
కానిస్టేబుల్ అని చెప్పగానే పోలీసులు వదిలిపెట్టేశారు. ఆ తర్వాత కొంతసేపటికి సెంటర్ ఎదురుగా ఉన్న హోటల్లోకి వెళ్ళాడు. గమనించిన మరికొందరు పోలీసులకు అనుమానం వచ్చింది. ముఖ్యమంత్రి భద్రతా డ్యూటీలో ఉండగా ఒక కానిస్టేబుల్ హోటల్లోకి ఎలా వెళతాడని? ఆరా తీయటం మొదలుపెట్టారు. టాస్క్‌ఫోర్స్ పోలీసు అధికారులతో మాట్లాడి గుర్తుతెలీని వ్యక్తి ఇచ్చిన వివరాలను చెప్పగా అలాంటి వ్యక్తి ఎవరూ తమ దగ్గర కానిస్టేబుల్‌గా పనిచేయటం లేదని సమాధానం చెప్పటంతో పోలీసు అధికారులకు షాక్ తగిలినట్లయ్యింది. మళ్ళీ పోలీసు అధికారులు సదరు వ్యక్తిగురించి వాకబుచేయగా అతనిపేరు జ్ఞానసాయి ప్రసాద్‌గా తెలిసింది. ప్రసాద్ ను అదుపులోకి తీసుకోవాలని ప్రయత్నిస్తే అతని ఆచూకీ తెలియలేదు. అతను సెంటర్లో తిరిగిన ప్రాంతాలు, హోటల్లోని సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నారు. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే ముఖ్యమంత్రి భద్రత అంటే కనీసం వందమంది ఉంటారు. వీరిలో డీఎస్పీ ర్యాంకు అధికారి చీఫ్ సెక్యూరిటి అధికారిగా ఉంటారు. చీఫ్ సెక్యూరిటి అధికారి కాకుండా సీఐ, ఎస్ఐ ర్యాంకుతో పాటు ఆర్మ్ డ్ రిజర్వు హెడ్ కానిస్టేబుళ్ళు, కానిస్టేబుళ్ళు, ఇంటెలిజెన్స్ బ్యూరో నుండి చాలామంది భద్రతలో ఉంటారు. ఇంతమంది భద్రతగా ఉన్న సెంటర్లో రేవంత్ సమీక్ష చేస్తున్న హాలులోకి గుర్తుతెలియని వ్యక్తి మూడుసార్లు వెళ్ళొచ్చాడంటే అర్ధమేంటి ? అతను ఏ ఉద్దేశ్యంతో లోపలికి, బయటకు తిరిగాడో? తెలియదు. ఒకవేళ రేవంత్ కు ఏదైనా హానిచేసే ఉద్దేశంతోనే లోపలకు వెళ్ళుంటే ఇంతమంది సెక్యూరిటీ ఉండికూడా ఏమిటి ఉపయోగం ? ఇక్కడే ముఖ్యమంత్రి భద్రతాలోపాలు స్పష్టంగా బయటపడ్డాయి. అందుకనే పోలీసు ఉన్నతాధికారులు ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకుని విచారణ చేయిస్తున్నారు.

# వందశాతం మళ్లీ మనదే అధికారం

మొదటిపేజీ తరువాయి..
మళ్లీ వెనక్కి వెళ్లుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పాతికేళ్ల స్ఫూర్తితో మళ్లీ తెలంగాణను నిలబెట్టుకునేందుకు పోరాడాలని పిలుపునిచ్చారు. దభారాస మాత్రమే తెలంగాణ కోసం పోరాడగలదు. ప్రజల కష్టాలు భారాసకు మాత్రమే తెలుసు. వంద శాతం మళ్లీ అధికారంలోకి వస్తాం. పోరాడి సాధించుకున్న తెలంగాణ మళ్లీ వెనక్కివె-ళ్తోంది. పాతికేళ్ల స్ఫూర్తితో మళ్లీ తెలంగాణను నిలబెట్టుకునేందుకు పోరాడాలి.'ఏడాది పొడవునా భారాస రజతోత్సవ కార్యక్రమాలు నిర్వహించాలి. ఏప్రిల్ 10న హైదరాబాద్‌లో బీఆర్ఎస్ ప్రతినిధుల సభ. రజతోత్సవ కార్యక్రమాల కోసం సబ్ కమిటీలు ఏర్పాటు చేయాలి. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడంపై ఇక నుంచి దృష్టి సారిస్తాం అని అన్నారు. ఏప్రిల్ 27న భారీ బహిరంగ సభ ఉంటుంది. ఏప్రిల్ 10 నుంచి 27 వరకు సభ్యత్వ నమోదు. ఆ తర్వాత సంస్థాగత కమిటీల ఏర్పాటు. అక్టోబరు, నవంబర్‌లో పార్టీ అధ్యక్షత ఎన్నిక. పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయి. స్థానిక ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం అందరూ కష్టపడాలి. ఒక్కసారి ఓటమికే కొట్టుకుపోయే పార్టీ కాదు భారాస. ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొని రాష్ట్రాన్ని సాధించిన పార్టీ. ఎమ్మెల్యేలు పార్టీ మారిన 10 స్థానాల్లో ఉప ఎన్నికలు ఖాయం. ప్రజల్లో ప్రభుత్వం గ్రాఫ్ పడిపోతోంది.. ఇక లేవదు. పార్టీని గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకూ పటిష్ఠంగా నిర్మించాలి. పార్టీ, ప్రజల శాశ్వత విజయం కోసం పనిచేయాలి' అని కేసీఆర్ సూచించారు. అంతకు ముందు ఎర్రవెల్లిలోని వ్యవసాయక్షేత్రం నుంచి కేసీఆర్ తెలంగాణ భవన్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు తెలంగాణ భవన్ వద్ద పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికాయి. సమావేశానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో పాటు రాష్ట్ర కార్యవర్గం, జిల్లా అధ్యక్షులు, ప్రస్తుత, మాజీ ఎంపీలు, శాసన మండలి సభ్యులు, శాసన సభ్యులు, కార్పొరేషన్ చైర్మన్లు, జిల్లా పరిషత్ చైర్మన్లు, డీసీసీబీ, డీసీఎంఎస్ అధ్యక్షులు, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జులు హాజరయ్యారు.



# ఏప్రిల్ 27న పెద్ద సభ!

మొదటిపేజీ తరువాయి..
మీడియాతో మాట్లాడుతూ.. సమావేశం వివరాలు వెల్లడించారు. 'ప్రజా ఉద్యమాలు, విప్లవ పోరాటాలకు పురిటిగడ్డ తెలంగాణ. తెలంగాణ పోరాటంలో ప్రాణత్యాగాల గురించి సమావేశంలో గుర్తు చేసుకున్నాం. రాబోయే కాలంలో పార్టీ కార్యక్రమాలపై కేసీఆర్ దిశానిర్దేశంచేశారు. అధికారమే పరమావధిగా పనిచేసే ఆలోచన లేదు. తెలంగాణ అస్తిత్వం, ప్రజల ప్రయోజనాలే ముఖ్యం. భారాస రజతోత్సవాలు ఏడాది పాటు నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించాం. ఉత్సవాల నిర్వహణకు సీనియర్ నేతల ఆధ్వర్యంలో త్వరలో కమిటీలను ఏర్పాటు చేయబోతున్నామని కేటీఆర్ తెలిపారు. ఇదిలావుంటే ఏప్రిల్ 27న భారీ బహిరంగ సభను నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రకటించారు. తెలంగాణ భవన్‌లో కేసీఆర్ అధ్యక్షతన పార్టీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశమైంది. ఈ సందర్భంగా పార్టీ సభ్యత్వ నమోదు, సిల్వర్ జూబ్లీ వేడుకలు, పార్టీ సంస్థాగత ఎన్నికలపై చర్చించారు. పార్టీ సిల్వర్‌జూబ్లీ వేడుకలను ఘనంగా నిర్వహించాలని కేసీఆర్ నిర్ణయించారు. ఏడాది పొడవునా ఘనంగా సిల్వర్ జూబ్లీ వేడుకలను నిర్వహించాలని శ్రేణులకు సూచించారు. అలాగే, పార్టీ కమిటీలు వేయాలని నిర్ణయించిన కేసీఆర్.. కమిటీలకు ఇన్‌చార్జ్‌గా హరీశ్‌రావుకు బాధ్యతలు అప్పగించారు. త్వరలోనే మహిళా కమిటీలను ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఏప్రిల్ పదో తేదీ నుంచి బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉంటుందని.. ప్రతి జిల్లా కేంద్రంలో పార్టీ సభ్యత్వ నమోదు కొనసాగుతుందన్నారు. అనుబంధ సంఘాల పటిష్ఠత కోసం సీనియర్ నేతలతో సబ్ కమిటీలు వేయనున్నట్లు తెలిపారు. అదే నెల 10న పార్టీ ప్రతినిధుల సభ ఉంటుందని చెప్పారు.

# ఢిల్లీ సీఎంపై వీడిన ఉత్కంఠ



మొదటిపేజీ తరువాయి..
స్వీకార కార్యక్రమంలో పాల్గొంటారు. ఢిల్లీ సీఎం ఎంపిక కోసం కేంద్ర మాజీ మంత్రి రవిశంకర్ ప్రసాద్, బీజేపీ జాతీయ కార్యదర్శి ఓపీ దన్కర్‌ను బీజేపీ అధిష్టానం నియమించింది. ఢిల్లీ బీజేపీ ఎమ్మెల్యేలతో సమావేశమైన ఈ ఇద్దరు పరిశీలకులు శాసనసభ్యుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. అదే సమయంలో అధిష్టానం నిర్ణయాన్ని సభ్యుల ముందుంచారు. చివరిగా ఏకగ్రీవంగా రేఖా గుప్తా పేరును ఢిల్లీ సీఎంగా ఎన్నుకున్నారు. ఢిల్లీ శాసనసభ ఎన్నికల ఫలితాలు విడుదలై 12 రోజులు పూ-ర్తయినా.. సీఎం ఎవరనేదానిపై క్లారిటీ రాలేదు. బీజేపీ శాసనసభపక్ష సమావేశం జరగడానికి ముందువరకు కూడా పది పేర్లు వినిపించాయి. ముందుగానే బీజేపీ అధిష్టానం ఢిల్లీ సీఎం ఎవరనేదానిపై ఓ నిర్ణయానికి వచ్చినప్పటికీ ఆ పేరు బయటకు రాకుండా చివరవ-రకు గోప్యత పాటించింది. ఢిల్లీ సీఎం ఎంపిక కోసం నియమించిన పరిశీలకులు ఎమ్మెల్యేల సమావేశంలో అధిష్టానం నిర్ణయాన్ని వెల్లడించారు. బీజేపీ హైకమాండ్ నిర్ణయానికి ఎమ్మెల్యేలంతా ఓకే చెప్పడంతో ఎలాంటి వివాదం లేకుండా ఢిల్లీ సీఎం ఎంపిక జరిగిపోయింది. ముఖ్యంగా రేఖా గుప్తా, ఢిల్లీ బీజేపీ మాజీ అధ్యక్షుడు విజేందర్ గుప్తా, సతీష్ ఉపాధ్యాయ్, పవన్ శర్మ, ఆశిష్ సూద్, శిఖా రాయ్, పర్వేష్ సాహిబ్ సింగ్, రవీంద్ర ఇంద్రరాజ్ సింగ్, కైలాష్ గంగ్వాల్, అనిల్ గోయల్, రాజ్ కుమార్ భాటియా పేర్లు వినిపించాయి. అనూహ్యంగా రేఖ గుప్తాను బీజేపీ ఢిల్లీ సీఎంగా ఎంపిక చేసింది. గతంలో మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌ఘడ్ సీఎంల ఎంపికలో అనూహ్యంగా కొత్తపేర్లను తెరపైకి తీసుకువచ్చింది. సామాజిక సమీకరణలతో పాటు తాజా రాజకీయ పరిస్థితులను పరిగణలోకి తీసుకుని బీజేపీ ముఖ్యమంత్రులను ఎంపిక చేస్తూ వస్తున్న విషయం తెలిసిందే. ఇదే సూత్రాన్ని ఢిల్లీ సిఎం ఎంపికలోనూ బిజెపి పాటించింది.



# ఛత్రపతి శివాజీకి సిఎం రేవంత్ ఘనంగా నివాళి

**హైదరాబాద్- నీలగిరివార్త :**
ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయనకు ఘనంగా నివాళి అర్పించారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఛత్రపతి శివాజీ చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుష్పాంజలి ఘటించారు. భారత దేశానికి అపారమైన సేవలు అందించిన శివాజీ మహారాజ్ వీరత్వం, పరిపాలనా నైపుణ్యం స్ఫూర్తిదాయకమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు వాకాటి శ్రీహరి, బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొని శివాజీ మహారాజ్ చిత్రపటానికి పుష్పాంజలి అర్పించారు. శివాజీ మహారాజ్ ధైర్యసాహసాలు, పరిపాలనా విధానాలు నేటితరానికి మార్గదర్శకంగా ఉంటాయని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శివాజీ మహారాజ్ ఆశయాలను కొనసాగిస్తూ ప్రజల సేవలో ప్రతి నాయకుడు పని చేయాలని నేతలు సంకల్పం వ్యక్తం చేశారు. ఇక దేశవ్యాప్తంగా శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ముఖ్యంగా ఆరాధ్య దైవంగా కొలిచే మహారాష్ట్ర ప్రజలు వాడవాడన సంబరాలు జరుపుకున్నారు.

# కేంద్రం నిధుల వరద

- వివిధ రాష్ట్రాలకు వరదసాయం విడుదల
- తెలంగాణకు రూ.231.75 కోట్లు..
- ఏపీకి రూ. 608.08 కోట్లు కేటాయింపు



**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**
గత ఏడాది సంభవించిన విపత్తులు, వరదలకు సంబంధించిన సాయాన్ని కేంద్ర ప్రభుత్వం బుధవారం ప్రకటించింది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా అధ్యక్షతన ఏర్పాటైన ఉన్నత స్థాయి కమిటీ ఐదు రాష్ట్రాలకు రూ.1554.99 కోట్ల అదనపు సాయాన్ని ఆమోదించింది. 2024లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిశాతో పాటు నాగాలాండ్, త్రిపుర రాష్ట్రాల్లో సంభవించిన విపత్తులకుగానూ మోడీ సర్కార్ ఆయా రాష్ట్రాలకు విపత్తు సాయంపై అందజేసింది. ఏపీ, తెలంగాణలో ఆకస్మిక వరదలు రావడంతో పాటు కొండ చరియలు విరిగి పడటం లాంటి ప్రకృతి విపత్తులు జరిగిన మిగితా మూడు రాష్ట్రాలకు కలిపి నిధులు రిలీజ్ చేసింది. తాజాగా, కేంద్ర ప్రభుత్వం అదనంగా కేటాయించిన మొత్తం నిధులు రూ. 1554.99 కోట్లలో ఏపీకి రూ. 608.08 కోట్లు, తెలంగాణకు రూ. 231. 75 కోట్లు.. త్రిపురకు రూ. 288.93 కోట్లు, ఒడిశాకు రూ. 255.24 కోట్లు, నాగాలాండ్ కు 170. 99 కోట్ల రూ-పాయలను విడుదలకు నిర్ణయం తీసుకుంది. కాగా, గతేడాది వరదలు, విపత్తు కారణంగా నష్టపోయిన రాష్ట్రాలకు ఇప్పటికే కొన్ని నిధులు విడుదల చేయగా.. నష్టపోయిన ప్రాంతాల్లో కేంద్ర బృందాలు పర్యటించి నివేదికలు ఇచ్చిన మరో ఐదు రాష్ట్రాలకు అదనంగా నిధులను కేటాయించింది. అయితే, 2024-25 ఆర్థిక సంవత్సరంలో కేంద్ర సర్కార్ ఎస్డీఆర్ఎఫ్‌లో భాగంగా 27 రాష్ట్రాలకు రూ. 18,322.80 కోట్లు విడుదల చేయగా.. 18 రాష్ట్రాలకు రూ. 4,808.30 కోట్లు రిలీజ్ చేసింది.



# మిర్చి రైతులను పట్టించుకోని బాబు

మొదటిపేజీ తరువాయి..
లేదని అన్నారు. మిర్చి రైతుల అవస్థలను చంద్రబాబు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. రైతులు పండించిన పంటను కూడా అమ్ముకోలేని పరిస్థితి ఉందన్నారు. మిర్చి పంటకు కనీసం రూ.11 వేలు కూడా గిట్టుబాటు ధర లేదు. ఆర్బీకే వ్యవస్థలను నిర్వీర్యం చేశారు. ఈ ఏడాది దిగుబడి కూడా బాగా తగ్గిపోయింది. రైతులను దళారీలకు అమ్మేసే పరిస్థితి కనిపిస్తోంది. ఎరువులను బ్లాక్‌లో కొనాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. జగన్ గుంటూరు పర్యటన నేపథ్యంలో భారీగా జనం తరలి వచ్చారు. మిర్చి యార్డ్ బయటకు వచ్చిన వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడుతుండగా .. సీఎం అంటూ నినాదాలతో ఆ ప్రాంతమంతా మారుమోగిపోయింది. దీంతో ఆయన ఏం మాట్లాడుతున్నారో వినిపించకుండా పోయింది. ఆపై పక్కకు వచ్చిన ప్రజల నినాదాల నడుమే మీడియాతో బిగ్గరగా మాట్లాడాల్సి వచ్చింది. ఈ క్రమంలో 'కూటమి ప్రభుత్వంలో ఏ ఒక్క రైతూ సంతోషంగా లేడు ' అని వైసిపి అధినేత జగన్ విమర్శించారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతులు చాలా కష్టాలు పడుతున్నారని అన్నారు. ఏ ఒక్క రైతూ సంతోషంగా లేడని చెప్పారు. ఏ పంటకూ గిట్టుబాటు లేకుండా పోయిందని, దీంతో రైతులు బతికే పరిస్థితి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వం పెట్టుబడి సాయం ఇవ్వలేదనీ, రైతులకు సున్నా వడ్డీ రాని పరిస్థితి నెలకొందని అన్నారు. మిర్చి రైతుల అవస్థలను చంద్రబాబు ఏమాత్రం పట్టించుకోవడం లేదని జగన్ ధ్వజమెత్తారు. రైతులు పండించిన పంటను కూడా అమ్ముకోలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ ఏడాది దిగుబడి కూడా బాగా తగ్గిపోయిందన్నారు. రైతులను దళారీలకు అమ్మేసే పరిస్థితి కనిపిస్తోందని, ఎరువులను బ్లాక్‌లో కొనాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. చంద్రబాబు ఇప్పటికైనా కళ్లు తెరవాలని జగన్ అన్నారు. రాబోయే రోజుల్లో రైతులకు అండగా వైసిపి ఉద్యమిస్తుందని వైఎస్ జగన్ తెలిపారు.

# హైదరాబాద్ వేదికగా ప్రపంచ అందాల పోటీలు

**హైదరాబాద్- నీలగిరివార్త:** ప్రపంచమంతా ఆసక్తిగా ఎదురుచూసే ప్రపంచ అందాల పోటీలకు హైదరాబాద్ వేదిక కానున్నది. ప్రతిష్టాత్మక మిస్ వరల్డ్ పోటీలను హైదరాబాద్‌లో నిర్వహించాలని నిర్వాహకులు నిర్ణయించారు. 72వ మిస్ వరల్డ్ పోటీలకు తెలంగాణ ఆతిథ్యం ఇవ్వనున్నది. దాదాపు నాలుగు వారాల పాటు జరిగే ఈ పోటీల ప్రారంభ, ముగింపు వేడుకలతో పాటు గ్రాండ్ ఫినాలేను సైతం హైదరాబాద్‌లోనే నిర్వహించనున్నారు. ప్రతిష్టాత్మక మిస్ వరల్డ్ ఫెస్టివల్‌లో 120కిపైగా దేశాలు పాల్గొంటాయి. బ్యూటీ విత్ ఏ పర్పస్ అనే థీమ్‌తో ఈ మిస్ వరల్డ్ పోటీలు నిర్వహించనుండగా.. దేశ విదేశాల ప్రతినిధులకు తెలంగాణ స్వాగతం పలుకబోతున్నది. మే 7 నుంచి ఈ అందాల పోటీలు జరగనున్నాయి. మే 31న గ్రాండ్ ఫినాలే నిర్వహిస్తారు. గతంలో న్యూఢిల్లీ, ముంబయి నగరాల్లో ఈ అందాల పోటీలు జరిగాయి. 71వ ఎడిషన్ ముంబయిలో నిర్వహించిన విషయం తెలిసిందే. ప్రపంచంలోనే అత్యుత్తమ మౌలిక సదుపాయాలున్న హైదరాబాద్ ఇప్పటికే పలు అంతర్జాతీయ వేడుకలకు వేదికైంది.

# కేసీఆర్‌వి పగటి కలలు!

- మళ్లీ అధికారంలోకి రావడం కల్ల
- మంత్రి పొంగులేటి విమర్శలు



**హైదరాబాద్- నీలగిరివార్త :**
మాజీ సీఎం కేసీఆర్ సీజనల్ రాజకీయవేత్త అని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. తిరిగి అధికారంలోకి వస్తామని కేసీఆర్ పగటికలలు కంటున్నారని విమర్శించారు. 14 నెలల నుంచి అజ్ఞాతంలో ఉన్న వ్యక్తికి అభివృద్ధి ఎలా కనిపిస్తుందని ప్రశ్నించారు. మేడిగడ్డ కుంగినప్పుడు, రాష్ట్రంలో భారీ వర్షాలు, వరదలు వచ్చినప్పుడు ఆయనకు ప్రజలు గుర్తుకురాలేదా అని నిలదీశారు. శాసనసభలో కీలకమైన తీర్మానాలు, కులగణన, ఎస్సీ వర్గీకరణ, భూభారతి బిల్లు, తెలంగాణ ఏర్పాటులో కీలక భూమిక పోషించిన మన్మోహన్ సింగ్ సంతాప తీర్మానానికి కూడా కేసీఆర్ హాజ-రుకాలేదని ఆరోపించారు. తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు సైతం గైర్హాజరయ్యారని విమర్శించారు. తెలంగాణ ప్రజలు కష్టపడి కేసీఆర్‌ను ప్రతిపక్షంలో కూర్చోబెడితే, ఆయన ఏనాడు ప్రజాతీర్పును గౌరవించ లేదన్నారు. ఆయన అసెంబ్లీకి వస్తే పదేళ్ల తన పాలనలో రాష్ట్రాన్ని ఏవిధంగా తిరోగమన దిశలోకి తీసుకెళ్లారో తెలుస్తుందని ధ్వజమెత్తారు. పదేళ్లలో కేసీఆర్ చేసిన అప్పులకు తెలంగాణ సమాజం ఆయనను ఎన్నటికీ క్షమించదన్నారు. ఇవన్నీ మరచిపోయి ఇప్పుడు అధికారంలోకి వస్తామని పగటి కలలు కంటున్నారని మండిపడ్డారు. కెసిఆర్ మాటలను ఆ పార్టీ కార్యకర్తలు కూడా నమ్మరని అన్నారు.

# మరో ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు పోల్స్

మొదటిపేజీ తరువాయి..
టి. జీవన్‌రెడ్డి, సామ రామ్మోహన్‌రెడ్డి, పారిజాతా నర్సింహారెడ్డి, హరివర్ధన్‌రెడ్డి, గదీశ్వర్‌రావు,అల్గుబెల్లి ప్రవీణ్‌రెడ్డి, నర్సారెడ్డి భూపతిరెడ్డి ఉన్నారు. ఎస్సీ కోటాలో మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్, అద్దంకి దయాకర్, సింగాపురంఇందిర,కొండ్రు పుష్పలీల, పిడమర్తి రవి, దొమ్మాట సాంబయ్య, రాచమళ్ల సిద్దేశ్వర్, దర్శన్, జ్ఞానసుందర్, భీంభరత్ పేర్లు ఉన్నాయి. మైనార్టీల నుంచి షబ్బీర్ అలీ, ఫిరోజ్ ఖాన్, మహ్మద్ అజారుద్దీన్, అజ్మతుల్లా హుస్సేనీ పేర్లు ఉన్నాయి. బీసీల నుంచి మధుయాష్కీగౌడ్, ఎగ్గె మల్లేశం, ఈరావత్రి అనిల్, చరణ్‌కౌశిక్ యాదవ్, సునీతా ముదిరాజ్, నీలం మధు, వజ్రేశ్‌యాదవ్, చెవిటి వెంకన్న, సంగిశెట్టి జగదీశ్వర్‌రావు, పున్నా కైలాశ్‌నేత, నవీన్ యాదవ్ పేర్లు ఉన్నాయి.

# సీఈసీగా జ్ఞానేశ్‌కుమార్

మొదటిపేజీ తరువాయి..
విరమణ చేసిన రాజీవ్ కుమార్ స్థానంలో జ్ఞానేష్ కుమార్ పోల్ ప్యానెల్ అధిపతిగా నియమితులయ్యారు. అయితే ఆయన నియామకాన్ని కాంగ్రెస్ తీవ్రంగా వ్యతిరేకించింది. అర్ధరాత్రి సమయంలో సీఈసీ పేరు ప్రకటించడమేంటి? అని నిలదీసింది. ఇక ఆయన నియామకాన్ని వ్యతిరేకిస్తూ మంగళవారం సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. బుధవారం విచారణకు రానున్నాయి.

# మరోమారు ఢిల్లీకి చంద్రబాబు

మొదటిపేజీ తరువాయి..
కేంద్ర జల శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భేటీ కానున్నారు. ఈ భేటీలో పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి నిధుల విడుదల అంశంపై చర్చ జరగనుంది. ముఖ్యంగా ప్రాజెక్టు కుడి, ఎడమ కాలువలను 17,500 క్యూసెక్కుల నీటి తరలింపు సామర్థ్యంతో నిర్మించేందుకు అవసరమైన ఆర్థిక సాయంపై అభ్యర్థన చేయనున్నారు. ఈ క్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర వ్యవసాయ శాఖా మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో కూడా భేటీ కానున్నారు. ఈ భేటీలో ముఖ్యంగా మిర్చి రైతుల సమస్యలపై చర్చ జరగనుంది. ఇటీవల మిర్చి ధర పతనం కారణంగా ఆ రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి ఈ సమస్యపై కేంద్రం నుంచి సాయం కోరనున్నట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రి ఇప్పటికే పలు మార్లు కేంద్రానికి లేఖలు రాసి, రైతులకు సరైన ధరలు, ప్రోత్సాహకాలు అందించాలని కోరారు. ఈ సమావేశాలు ముగించుకున్న తర్వాత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 20వ తేదీ రాత్రి తిరిగి అమరావతికి చేరుకోనున్నారు. ఈ సమావేశాలు రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమానికి ఎంతో కీలకం కానున్నాయి. ముఖ్యమంత్రి ఢిల్లీ కార్యక్రమం తర్వాత అమరావతికి చేరుకుని, అక్కడి ప్రభుత్వ కార్యాలయాల పనులు, తదితర కార్యక్రమాలకు సంబందించిన ఆదేశాలు ఇవ్వనున్నారు. దీంతో ఈ ఢిల్లీ పర్యటన రాష్ట్ర ప్రజలకు చాలా ఉపయోగకరంగా మారే అవకాశం ఉందని ఆయా వర్గాలు అంటున్నాయి.

# బీఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్

మొదటిపేజీ తరువాయి..
నష్టపోతున్నారని ఈటల ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా గ్రీన్ ఫిల్డ్ భూ నిర్వాసితులు తీవ్రంగా నష్టపోతున్నారని విమర్శించారు. గ్రీన్ ఫిల్డ్ హై వే పనులు వేగంగా జరుగుతున్నా.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం.. కేంద్రంపై బురద జల్లే ప్రయ-త్నం చేస్తోందని ఈటల విమర్శించారు. రేవంత్ రెడ్డి ఇకనైనా కళ్లు తెరవాలని హితవు చెప్పారు ఎంపీ. ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలపై పోరాటం చేస్తామని ఎంపీ ఈటల ప్రకటించారు. దేశ వ్యాప్తంగా కులగణన చేసే పరిస్థితి లేదని ఈటల స్పష్టం చేశారు. కుల గణనకు బీజేపీ వ్యతిరేకం కాదని స్పష్టం చేశారాయన. కాంగ్రెస్ పార్టీ చేసిన కులగణనకు చట్టబద్ధత ఉందా? అని ఎంపీ ప్రశ్నించారు. తమిళనాడులో చేసిన విధంగా చేస్తే స్వాగతిస్తామన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీకి కట్టుబడి కులగణన చేసి స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని డిమాండ్ చేశారు.



printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUB-LICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/11957/2009. Cell No : 96765 49223.

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు గురువారం 20-2-2025





# ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగిశాక తెలంగాణ ఆర్టీసీ సమ్మె సైరన్...?



కూకట్ పల్లి ఫిబ్రవరి 19 నీలగిరి వార్త

తెలంగాణ రేవంత్ రెడ్డి సర్కార్ కు బిగ్ షాక్ తగలనుంది. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగిశాక ఆర్టీసీ సమ్మెకు దిగనున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఎమ్మెల్సీ ఎన్నికల కారణంగా యాజమాన్యంతో చర్చలు వాయిదా పడినట్లు తెలిసింది. ఈ క్రమంలోనే ఎన్నికల కోడ్ ముగిసే వరకు రేవంత్ సర్కారుకు కార్మికులు గడువు ఇచ్చినట్లు సమాచారం. కోడ్ ముగియగానే మరో నోటీసు ఇవ్వాలని టీజీఎస్ఆర్టీసీ నిర్ణయానికి వచ్చింది. ఇప్పటికే గత నెలలో ఆర్టీసీ సంఘాలు ఓ సమ్మె నోటీసు ఇచ్చాయి. తొలుత ఐదారు రోజులు సమ్మె అనంతరం నిరవధిక సమ్మెకు కార్మికులు ప్రణాళిక సిద్ధం చేసుకుంటున్నారు. కాగా, కార్మికుల సమస్యలు, ప్రభుత్వంలో విలీనం, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పీఆర్సీ వంటి పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సమ్మె సైరన్ మోగించనున్నారని. విశ్వసనీయ ఆర్టీసీ కార్మికుల సమాచారం. ఈ విషయంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎటువంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి.

# 45వ వార్డులో రోడ్డు తవ్వి వదిలేసిన మున్సిపల్ అధికారులు

**మంచినీళ్లు రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్న వార్డు ప్రజలు**

**వెంటనే పైపులు వేసి నీళ్లు ఇవ్వాలని కోరుతున్న వార్డు ప్రజలు**



నీలగిరి వార్త, సూర్యాపేట:-

సూర్యాపేట పట్టణంలోని 45 వ వార్డులో పాత రామలింగేశ్వర టాకిస్ నుండి వనజా హాస్పిటల్ వరకు రోడ్డు తవ్వి వదిలివేయడంతో ఇబ్బందులు పడుతున్నామని స్థానిక ప్రజలు తెలిపారు. బుధవారం నాడు వారు వార్డులో మాట్లాడుతూ గత సంవత్సరం నుండి నీటి సరఫరా లేకపోవడం వలన వార్డు కౌన్సిలర్ గండూరి పావని క్రపాకర్ ఆధ్వర్యంలో ట్యాంక్ ల ద్వారా నీటి సరఫరా చేస్తున్నారని అన్నారు. ఇటీవల నీళ్లు ఇస్తామని చెప్పి రోడ్డు తవ్వి వదిలేశారని, పైపు లైన్లు వేయకపోవడం వలన మున్సిపల్ నీళ్లు రావడం లేదని అన్నారు. గత ఇరవై రోజుల క్రితం రోడ్లు తవ్వారని, ఇంతవరకు పైపు లైన్లు వేయలేదని, వేసవికాలంలో నీళ్లు లేక ఇబ్బందులు పడుతున్నామని చెప్పారు. రోడ్డు మీద తవ్వడంతో వాహనదారులకు కిందపడి దెబ్బలు తగులుతున్నాయని చెప్పారు. వెంటనే పైపులు వేసి నీళ్లు ఇవ్వాలని మున్సిపాలిటీ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వార్డుకు చెందిన మహిళలు ఉప్పల రాణి, పోతు రాజ్యం, రవ్వ శ్రీవిద్య, పోతు రోజా, కుక్కడపు జానమ్మ, శ్రీపాద రాజేశ్వరి, రేష్మ, గుండా సరస్వతి, తప్సి రాములమ్మ, ఓరుగంటి మేఘన, ఉపేందర్, జడిగల నర్సమ్మ, కుక్కడపు సైదమ్మ, నూకల శైలజ, షేక్ లతీఫ్, లింగంపల్లి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# కందుల కొనుగోలు సీసీ కేంద్రాలు ఏర్పాటు చేయాలి?

**సీసీకి ఇవ్వడానికి సిద్ధంగా ఉన్న రైతులు**

**గత సంవత్సరం మల్లేపల్లిలో ఏర్పాటు చేసిన సిసి కేంద్రాలు**

**ఈ ఏడాది ఇంకా ప్రారంభం కానీ కందుల సీసీ కేంద్రాలు**

**వెంటనే సీసీ కేంద్రాలను ఏర్పాటు చేయాలి**

**దేవరకొండ మండల రైతు సంఘం కార్యదర్శి పల్ల రంగారెడ్డి డిమాండ్**

దేవరకొండ నీలగిరి వార్త,




దేవరకొండ నియోజకవర్గం వ్యాప్తంగా రైతులు ఈ ఏడాది కందులను పండించి మార్కెట్ కేంద్రాలలోని సీసీ కి అందించడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ వ్యవసాయ మార్కెట్ అధికారులు సీసీ కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడం శోచనీయమని దేవరకొండ మండల రైతు సంఘం కార్యదర్శి పల్ల రంగారెడ్డి ఒక ప్రకటనలో బుధవారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కందులను పండించి ఇళ్లలో నిల్వ ఉంచినారని వెంటనే సీసీ కేంద్రాలు ఏర్పాటు చేశారని తెలిపారు . నియోజకవర్గ వ్యాప్తంగా పండించిన కందులను సిసి కేంద్రాలకు తీసుకురావడానికి రైతులు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. మార్కెటింగ్ వ్యవసాయ శాఖ గత సంవత్సరం మల్లెపల్లి లో ఏర్పాటు చేసిందని ఇప్పటివరకు కందులు పండించిన రైతులు సీసీ కేంద్రాల కోసం ఎదురు చూస్తున్నారని ఆయన తెలిపారు. వెంటనే సీసీ కేంద్రాలను ఏర్పాటు చేయాలని లేని పక్షంలో రైతులతో ఉద్యమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు.

# ఇందిరా అనాధవృద్ధాశ్రమంలో అన్న వితరణ

మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: ఫిబ్రవరి 19



మునగాల:మండలపరిధిలోని ముకుందాపురంగ్రామం లోఉన్న ఇందిరాఅనాధ వృద్ధాశ్రమంలో హైదరాబాద్ నగరం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని బాచుపల్లి గ్రామానికి చెందిన. గాదె శ్రీనివాసరెడ్డి. నెల మాసికం సందర్భంగా వారి కుటుంబ సభ్యులు భార్య గాదె రమాదేవి కుమార్తె మాళవికలు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో మండలపరిధిలోని నరసింహపురం గ్రామా నికి చెందిన సామాజికఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని అన్న వితరణకార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వేమూరి సత్యనారాయణ మాట్లాడుతూ, సుదూర ప్రాంతాల్లో ఉన్నవారు కూడా వారికుటుంబాలలో జరిగే వివిధ కార్యక్రమాల సందర్భంగా ఇలా నిరాధారణకు గురై. ఎవరు లేని అనాధవృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం సంతోషదాయకమని. అలాగేఈకార్యక్రమాన్ని. ఏర్పాటుచేసిన వారికుటుంబ సభ్యులు భార్య రమాదేవి కూతురు మాళవికకు అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో చెర్వుపల్లి నాగేశ్వరరావు, ఆశ్రమం నిర్వాహకులు నాగిరెడ్డి విజయమ్మ, కోఆర్డినేటర్ వాచేపల్లి జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ పదేళ్ల పాలనలో ఉమ్మడి నల్గొండ జిల్లా అభివృద్ధిని విస్మరించారు

**ఉమ్మడి జిల్లాలో 11చోట్ల బిఆర్ ఎస్ పార్టీ డిపాజిట్ లు కోల్పోయింది**

**పెద్దగట్టు అభివృద్ధి కోసం 60 కోట్లు కేటాయించి, ఘాట్ రోడ్డు నిర్మాణం చేస్తాము**

**కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో రెండు లక్షల కోట్ల రూపాయల అవినీతి జరిగింది**

**పెద్దగట్టు జాతరకు విచ్చేసిన రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే లు**

**ఘనస్వాగతం పలికిన సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు**







నీలగిరి వార్త, సూర్యాపేట:-

పెద్దగట్టు లింగమంతుల స్వామి ఆలయం అభివృద్ధి కి 60 కోట్లు కేటాయించి ఆలయం వద్ద ఘాట్ రోడ్డు నిర్మాణం తో పాటు గెస్ట్ హౌస్ నిర్మాణం చేస్తామని, నిత్యం వచ్చే భక్తులకు గుడి వద్ద వసతి సౌకర్యం కల్పిస్తామని తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.

బిఆర్ ఎస్ పార్టీ పదేళ్ల పాలనలో కెసిఆర్ ఉమ్మడి నల్గొండ జిల్లా అభివృద్ధి ని విస్మరించారని అందుకే 11 అసెంబ్లీ స్థానాలలో బిఆర్ ఎస్ పార్టీ డిపాజిట్ లు కోల్పోయిందని, రెండు పార్లమెంటు స్థానాలలో ఉనికి కోల్పోయిందని, సూర్యాపేట అసెంబ్లీ నియోజకవర్గం లో డబ్బులు పంచి జగదీష్ రెడ్డి కొద్ది మెజారిటీతో విజయం సాధించారని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. బుధవారం నాడు ఆయన ఆలేరు, నకిరేకల్, మిర్యాలగూడ శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, వేములవీరేశం, బత్తుల లక్ష్మారెడ్డి లతో కలిసి దురాజ్ పల్లి లోని పెద్దగట్టు ఆలయాన్ని సందర్శించి స్వామి వారి పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ రెడ్డి, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి, ఆలయ చైర్మన్ నర్సయ్య యాదవ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి గా వున్న సమయంలో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి హయాంలో ఎస్ ఆర్ ఎస్ ఎపి కాలువలు తవ్వారని అన్నారు. ఎస్ ఎల్ బిసి సొరంగం పనులను గత పదేళ్ల కాలంలో కెసిఆర్ ప్రభుత్వం విస్మరించిందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఎస్ ఎల్ బిసి సొరంగం పనులు తిరిగి ప్రారంభించామని అన్నారు. శ్రీశైలం ఎడమ కాలువ సొరంగం పనులు పూర్తిచేసి ఉమ్మడి నల్గొండ జిల్లా కు కృష్ణా జలాలు తీసుకుని వచ్చి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామని ఆయన అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం లో రెండు లక్షల కోట్ల రూపాయల అవినీతి కి పాల్పడినారని, మేడిగడ్డ ప్రాజెక్టు కుంగిపోయి, నీరు వదిలే పరిస్థితి లేదని ఆయన అన్నారు.

ఆంధ్రలో నష్టం జరుగుతుందని తెలిసినప్పటికీ తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిందని, ఎన్ని అవరోధాలు ఎదురైనప్పటికి సోనియా గాంధి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కు కట్టుపడి పనిచేశారని అన్నారు. కల్వకుంట్ల కవిత అధికారంలో వున్న పదేళ్ల కాలంలో ఎప్పుడూ పెద్దగట్టు జాతరకు రాలేదని, ఇప్పుడు వచ్చి పసలేని ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి బలమైన క్యాడర్ వుందని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇరవై ఏళ్ల పాటు అధికారంలో వుంటుందని ఆయన అన్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలపై స్పందిస్తూ తెలంగాణ రాష్ట్రములో బిజెపికి ఓట్లు గాని సీట్లు గాని వచ్చే పరిస్థితి లేదని అన్నారు. తమ ప్రభుత్వం అన్ని మతాలను సమానంగా గౌరవిస్తూ అందరి పండుగలను నిర్వహిస్తామని అన్నారు. జగన్ ఆంధ్రకు కృష్ణ జలాలు తీసుకుని పోతుంటె కెసిఆర్ ఏనాడు మాట్లాడలేదని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారని , జగన్ కు రాచమర్యాదలు చేసింది బిఆర్ ఎస్ ప్రభుత్వమేనని మంత్రి అన్నారు . ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# వేసవిలో నీటి ఎద్దడి రాకుండా పటిష్ట చర్యలు చేపట్టండి

**అధికారులు నిరంతరం క్షేత్రస్థాయి పర్యటనలుచేపట్టాలి.**

**జిల్లాకలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్.**





మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త:

మునగాల:జిల్లాలోని వచ్చే మూడు మసాల్లో ఎక్కడకూడా నీటి ఎద్దడి సమస్యలు రాకుండాపక్కా ప్రణాళికతో నీటిఎద్దడి నివారణ చర్యలుచేపట్టాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ అధికారులనుఆదేశించారు. బుధవారం ఇమామ్ పేట లోని మిషన్ భగీరద నీటిశుద్ధి 95 ఎం ఎల్ డి కేంద్రాన్ని పరిశీలించి అధికారులకు దిశానిర్దేశయం చేసారు. నీటిశుద్ధికేంద్రం పరిధిలోని రెండు మున్సిపాలిటీలు సూర్యాపేట, కోదాడ, అలాగే మండలాలు చిలుకూరుకింద (19)గ్రామాలు, కోదాడ కింద (24)గ్రామాలు, అనంతగిరి కింద (24) గ్రామాలు,, మునగాల కింద (32) గ్రామాలు,నడిగూడెం కింద (17) గ్రామాలు, పెన్ పహాడ్ కింద (52) గ్రామాలు అదేవిదంగా సూర్యాపేట పరిధిలోని (15) గ్రామీణ ఆవాసాలు, 4 విలీన ఆవాసాలు లకు మిషన్ భగీరథ త్రాగు నీటి సరఫరా వేసవిలో నిరంతరం జరగాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో మిషన్ భగీరథ ఈ ఈ అరుణాకర్ రెడ్డి, గ్రిడ్, ఈ ఈ శ్రీనివాస్ రావు, ఇంట్రా, డిపిఓ నారాయణరెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, మిషిన్ భగీరథ డిఈరాజేందర్,పాండు,తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తప్పక విజయం సాధిస్తాం



**ఈటల రాజేందర్ బిజెపి ఎం.పీ**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఓ సిటీలోని ఎర్రబెల్లి ప్రదీప్ రావు క్యాంప్ కార్యాలయం నందు నిర్వహించినటువంటి మీడియా సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు , మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ మాట్లాడారుఉపాధ్యాయ ఎమ్మెల్సీ ప్రచారం కు పోతే సంపూర్ణ మద్దతు ఇస్తున్నారు. విద్య వ్యవస్థలను కేసీఆర్ భ్రష్టు పట్టించారు అన్నారు. అదే తరహాలో కాంగ్రెస్ నడుస్తోంది. బి ఆర్ఎస్ కు పట్టిన గతే కాంగ్రెస్ పార్టీకి పడుతోంది. పార్లమెంట్ చట్టం ప్రకారం భూ నిర్వాసితులకు 3రెట్లు అధికంగా ఇవ్వాలి... కానీ ప్రభుత్వం నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారు. నేషనల్ హై వే కోసం సేకరించే భూములను రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలి.. కేంద్రం డబ్బు లు చెల్లిస్తుంది. గ్రీన్ ఫిల్డ్ భూ సేకరణలో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు అని ఈటెల రాజేందర్ ఆవేదన వ్యక్తం చేశారు రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా గ్రీన్ ఫిల్డ్ భూ నిర్వాసితులు తీవ్రంగా నష్టపోతున్నారు గ్రీన్ ఫిల్డ్ హై వే పనులు వేగంగా జరుగుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోంది కేంద్రం పై బురద జల్లే ప్రయత్నం రాష్ట్ర ప్రభుత్వం చేస్తోంది అన్నారు.

ప్రభుత్వనికి విజ్ఞప్తి చేస్తున్నాం.. సర్వే మళ్లీ చేయాలి.. లేదంటే రైతుల తరుపున ఉద్యమిస్తాం రైతులు ఆత్మహత్యకు పాల్పడ్డాడుతున్నారు.. ఈ కార్యక్రమంలో భారతీ య జనతా పార్టీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థి పులి సర్వోత్తమ్ రెడ్డి, భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు మాజీ శాసన సభ్యులు కొండేటి శ్రీధర్, మాజీ పార్లమెంట్ సభ్యుడు సీతారాం నాయక్, మాజీ శాసనసభ్యులు వన్నాల శ్రీరాములు, జిల్లా అధ్యక్షులు గంట రవి, సంతోష్ రెడ్డి, పూర్వ జిల్లా అధ్యక్షులు రావు పద్మ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ కాళీ ప్రసాద్, వన్నాల వెంకటరమణ, రత్నం సతీష్ షా, జిల్లా కౌన్సిల్ మెంబర్ తాబేటి వెంకట్ గౌడ్, జిల్లా ఎమ్మెల్సీ ఎన్నికల కన్వీనర్ బైరి మురళీకృష్ణ భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, తదితర బిజెపి నాయకులు, రైతులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వరంగల్ అర్బన్ పరిధిలోనే రిజిస్ట్రేషన్లు జరపాలి

**మంత్రి కొండ సురేఖకు వినతి పత్రం అందజేసిన శామంతుల శ్రీనివాస్**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఖిలవరంగల్ సబ్ రిజిస్ట్రేషన్ పరిధిలోని ఖిలవరంగల్ మండలంతో పాటు, కాశిబుగ్గ, రామన్నపేట, దేశాయి పేట, ఏనుమాములా, చింతల్, ఉర్సు, రంగశాయి పేట, ఐలోని మండలంతో కూడుకున్న ప్రాంతాలను, వరంగల్ తూర్పు ప్రజలకు అందుబాటులో ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని, వరంగల్ జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ ఛైర్మెన్ శామంతుల శ్రీనివాస్,బుధవారం రాంనగర్ లోని మంత్రి స్వగృహం లో కలిసి వినతి పత్రం సమర్పించారు. యీ సందర్భంగా తక్షనమే రిజిస్ట్రేషన్ స్టాంప్స్ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ బుద్ధ ప్రకాష్ కి ఫోన్ ద్వారా సమస్యను తెలిపారు, వెంటనే తగు చర్యలు తీసుకోవాలి అని కొరారు. ఈ సందర్భంగా శామంతుల శ్రీనివాస్ తో పాటు పలువురు న్యాయవాదులు, దస్తవేజు లేకరులు మంత్రి సురేఖ కు ప్రత్యేక కృత్ఞతలు తెలిపారు.

# కమలాపూర్ పోలీస్ స్టేషన్ను ఆకస్మిక తనిఖీ చేసిన సిపి



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

కమలాపూర్ పోలీస్ స్టేషన్ వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా బుధవారం వారం ఆకస్మిక తనిఖీ చేశారు ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలతో పాటు సిబ్బంది ఇన్స్ స్పెక్టర్ కార్యాలయము పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనితీరు పోలీస్ స్టేషన్ పెండింగ్ కేసులపై సీపీ ఆరా తీయడంతో పాటు నేరాల నియంత్రణ కు తీసుకుంటున్న చర్యలను ఇన్స్ స్పెక్టర్హరికృష్ణని అడిగితెలుసుకున్నారు.

## యువత శివాజీ గొప్పతనాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

### చీర్లవంచ గ్రామంలో చత్రపతి శివాజీ విగ్రహ ఆవిష్కరణలో పాల్గొన్న ప్రభుత్వ విప్



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి
నేడు ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు పురస్కరించుకొని వేములవాడ అర్బన్ మండలం ఛీర్లవంచ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ విగ్రహన్ని వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరించారు. సందర్భంగా చత్రపతి శివాజీ గొప్పతనాన్ని ఆది శ్రీనివాస్ కొనియాడారు. ప్రస్తుతం యువత శివాజీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పిల్లి కనకయ్య వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ఎంపీటీసీలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆర్యవైశ్య సంఘం నేతలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

## బడ్జెట్లో ఉపాధి హామీకి 2,50,000 కోట్లు కేటాయించాలి: కంబాలపల్లి ఆనంద్.



నీలగిరివార్త, కొండమల్లేపల్లి:
కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీకి బడ్జెట్లో 2,50,000 కోట్లు కేటాయించి రోజు కూలి 600 రూపాయలు పెంచాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొండమల్లేపల్లి మండలం కొలుముంతలపాడ్ గ్రామంలో ఉపాధి హామీ కూలీల పని చెసే ప్రదేశం లో కూలీల సమస్యలు తెలుసుకుని అనంతరం కంబాలపల్లి ఆనంద్ మాట్లాడుతూ ఫిబ్రవరి 1 పార్లమెంట్లో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ కేవలం 86 వేల కోట్లు ఉపాధి హామీ కేటాయించటం వల్ల ఉపాధి హామీ కూలీలను పనికి దూరం చేయటం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికీ అమలు చేస్తున్న ఉదయం సాయంత్రం రెండుసార్లు పని ప్రదేశంలో ఫోటోలు తీసే విధానం వల్ల గ్రామీణ ప్రాంతంలో ఏజెన్సీ ఏరియాలో ఇంటర్నెట్ సపోర్ట్ చేయక పోవడం వల్ల ఫోటోలు అప్లోడ్ కాక పోవడంతో నేటికీ వేతనాలు చెల్లించలేని పరిస్థితి ఉన్నదని, కొన్ని గ్రామాల్లో ఫీల్డ్ అసిస్టెంట్లు లేకపోవడం వల్ల మూడు గ్రామపంచాయతీలు ఒకే ఫీల్డ్ అసిస్టెంట్ ఫోటోలు అప్లోడ్ చేయలేని పరిస్థితి ఉన్నది అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో 86 నుండి రెండు లక్షల 50 వేల కోట్లు పెంచి రోజు కూలి 600 రూపాయలు 200 పని దినాలు పెంచి పట్టణ ప్రాంతాలకు ఉపాధి హామీ చట్టాన్ని విస్తరింప చేయాలి అని అన్నారు. సీనియర్ మేట్లను నియమించాలి. ఫోన్ అప్లోడ్ చేసే విధానం రద్దు చేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల బాధ్యులు ఏ వెంకటయ్య కూలీలు పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజి అడుగుజాడల్లో నడవాలి బిజెపి పట్టణ అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్




నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

శివాజి మహారాజ్ సిద్ధాంత లలో ప్రతి ఒక్కరూ నడవాలని వేములవాడ బిజెపి పట్టణ అధ్యక్షుడు డాక్టర్ రాపల్లి శ్రీధర్ అన్నారు బుధవారం వారి జయంతి ని పురస్కరించుకొని బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో బిజెపి నాయకులతో కలిసి మహంకాళి చౌరస్తా లో వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ హిందూ సామ్రాజ్య స్థాపన కొరకు పోరాడిన మహనీయుడు అని కొనియాడారు ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ప్రతాప రామకృష్ణ రేగుల మల్లికార్జున్ రేగుల సంతోష్ బాబు సంటి మహేష్,రాజ్ కుమార్ అడ్వకేట్ రేగుల శ్రీకాంత్ రేణికింది అశోక్ బుర్ర మనీష సగ్గు రాహుల్ అన్నం నర్సయ్య మామిండ్ల లక్ష్మన్ మహిళా అధ్యక్షురాలు రాధిక బూత్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ సిటీ పనులను నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయండి

### బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
స్మార్ట్ సిటీ పనులను నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. హనుమకొండ జిల్లా జిడబ్ల్యూ సి పరిధిలోస్మార్ట్ సిటీ పథకం క్రింద కొనసాగుతున్న పలు అభివృద్ధి పనులను కమిషనర్ బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా టీచర్స్ కాలనీ ఫేజ్ -1 లో సిసి రోడ్ ను, వడ్డేపల్లి బండ్ పై కొనసాగుతున్న అభివృద్ధి పనులు, 52 వ డివిజన్ రాజాజీ నగర్ కల్వర్టు పనులు, నయీం నగర్ లో రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు,పద్మాక్షి టెంపుల్ రోడ్డు యందు సిసి రోడ్డు డ్రైన్ పనులను కమిషనర్ కొలతల ద్వారా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర డి ఈ లు రవి కిరణ్ అజ్మీరా శ్రీకాంత్ స్మార్ట్ సిటీ పిఎంసి భాస్కర్ రెడ్డి శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

### దామెర, ఎల్కతుర్తి జయంతి వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి,ఆరె కుల సంఘం రాష్ట్ర కార్యదర్శి సుఖినే సంతాజీ



ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి
ఆరెకుల ఆరాధ్య దైవ సమానులు మహారాష్ట్రలోని బోస్లె కులంలో జన్మించి స్వశక్తితో మరాఠ సామ్రాజ్యం స్థాపించి దేశంలోని బహుజనులకు చీకటి బతుకుల్లో వెలుగులు నింపిన వ్యక్తి చత్రపతి శివాజీ మహారాజ్ మండల కేంద్రం లోని ఆరెకులస్తుల మండల అధ్యక్షులు కుడితాడి రాజు ఆధ్వర్యంలో జరిగినటువంటి చత్రపతి శివాజి మహారాజ్ జయంతి వేడుకలను పార్టీలకతీతంగా జయంతి వేడుక నిర్వ



హించారు అనంతరం చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించినారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ దేశంలోని రైతులు స్త్రీలు ఉన్నత వర్గాలు నిమ్నవర్గాలకు భాగస్వామ్యం చేసి ఆదర్శ బహుజన రాజ్యం స్థాపించిన యోధుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని అన్నారు చిన్నతనంలోనే యుద్ధం చేసి కోటలను గెలుస్తూ మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదిరించి చరమ గీతం పాడి భారతదేశంలో మరాఠా సామ్రాజ్యం స్థాపించి స్త్రీని గౌరవించి హిందూ ధర్మానికి వన్నెతెచ్చిన వీరుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆరె సంఘం మండల అధ్యక్షుడు కుడితాడు రాజు, రాజేశ్వర రావు, కృష్ణ గోలి రాజేశ్వర్ రావు యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంబాల శ్రీకాంత్ బక్కి, రవీందర్ రెడ్డి, రాజేందర్ రమేష్,హింగే శ్రీకాంత్, రమేష్ బాబు, సురేందర్, సతీష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు..

## యూత్ కాంగ్రెస్ గ్రామకమిటీల నియామకం



“నియామక పత్రాన్ని అందజేస్తున్న మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తక్కెలపాటి సాయి”

మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త:

మునగాల:మండలంలోని గణపవరం, కొక్కిరేణి, తిమ్మారెడ్డి గూడెం,గ్రామాలలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులను, కార్య దర్శులను గ్రామంలో పార్టీఅధ్యక్షులు,పార్టీ బాధ్యుల ఆధ్వ ర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గణ పవరం యూత్ అధ్యక్షుడిగా మేడం దుర్గాప్రసాద్, కార్య దర్శిగా పచ్చిపాల నాగరాజు, కొక్కిరేణి యూత్ అధ్యక్షుడిగా పిల్లి నరేష్, కార్యదర్శిగా కామల్ల పవన్ తిమ్మారెడ్డిగూడెం యూత్ అధ్యక్షుడిగా కోచర్ల భారత్ బాబు, కార్యదర్శిగా తిమ్మారెడ్డి మధుసూదన్ రెడ్డి,ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి మునగాల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తక్కెలపాటి సాయి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సందర్భంగావారు మాట్లాడుతూ, రాష్ట్రయూత్ కమిటీ పిలుపుమేరకు స్థానికశాసన సభ్యురాలు పద్మావతిరెడ్డి, ఆదేశానుసారం, మండల పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి సూచనల మేరకు మండలంలోని ప్రతిగ్రామంలో యువ జన కమిటీలను నియమించనున్నట్లు తెలిపారు. నూతనంగా ఎన్నికైన కమిటీ అధ్యక్ష కార్యదర్శులకు, కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో యువత ముందల నుండి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపె డుతున్న అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేసే ప్రజలకు తీసుకువెళ్లి మండలంలోని అన్ని గ్రామపంచాయతీల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థలను గెలుచుకొని కోదాడ శాసనసభ్యురాలు శ్రీ నలమాధ ఉత్తమ్ పద్మావతిరెడ్డి, కి కానుకగా ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ ఉపాధ్యక్షుడు అమరబోయిన మట్టయ్య, కాలే సామెల్, కాంగ్రెస్ ఫర్టి సీనియర్ నాయకులు పోటు అశోక్, పిఎసిఎస్ డైరెక్టర్ పచ్చిపాల శ్రీను, బూసిపల్లి శ్రీనివాస్ రెడ్డి, సూరేపల్లి రమేష్, వజన, నాయకులు షేక్ పాషా, మునగలేటి వీరబాబు,పచ్చిపాల నవీన్, పాల్గొన్నారు.

## చలో విద్యుత్ సౌదాను విజయవంతం చేయాలి

- -ఐటిఐ చేసిన ఆర్టిజన్స్ కి జేఎల్ఎం జె పి ఎ ఇవ్వాలి.
- -డిగ్రీ పీజీ చదివిన వారికి జూనియర్ అసిస్టెంట్ ఇవ్వాలి.
- -డిప్లమా ఉన్నవారికి సబ్ ఇంజనీర్ పోస్ట్ ఇవ్వాలి.
- -టెన్త్ ఇంటర్ చేసిన వారికి ఆఫీసు అపార్ట్మెంట్ ఇవ్వాలి.
- -చదువు లేని వారికి తగిన ఉద్యోగం కల్పించాలి.



మద్దిరాల నీలగిరి వార్త ఫిబ్రవరి 20
సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలో చలో విద్యుత్ సౌధాన విజయవంతం చేయాలి రాష్ట్రంలో 23 వేల మంది తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్లను కన్వరన్ చేయాలని కోరుతూ టీవీ ఏసి ఆధ్వర్యంలో చలో విద్యుత్ సౌదా అను విజయవం చేయాలని తెలంగాణ విద్యుత్ ఆర్టీ జన్ మండల అధ్యక్షులు కొమ్ము సంజీవ పిలుపునిచ్చారు ఈ మేరకు గురువారం 132 /,33 కె.వి సబ్ స్టేషన్లలో చలో విద్యుత్ సౌదా పోస్టల్లను ఆవిష్కరించి మాట్లాడారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఆర్టిజన్లు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను పరిష్కరించాలన్నారు డిగ్రీ పీజీ చదివిన వారికి జూనియర్ అసిస్టెంట్ ఇవ్వాలని డిప్లమా ఉన్నవారికి సబ్ ఇంజనీర్ పోస్ట్ ఇవ్వాలని పదవ తరగతి ఇంటర్ పూర్తి చేసిన వారికి ఆఫీసు సబార్డినేట్ పోస్ట్ ఇవ్వాలని చదువు లేని వారికి తగిన ఉద్యోగం కల్పించి వెంటనే ఆర్టిజన్లు కన్వెన్షన్ కల్పించాలని ప్రధాన డిమాండ్ తో చలో విద్యుత్ సౌదాలో ప్రతి ఆర్టిజన్ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు

## ఘనంగా ఛత్రపతి శివాజీ శోభాయాత్ర



నీలగిరి వార్త, కొండమల్లేపల్లి:
శివాజీ యువదల్ కొండమల్లేపల్లి వారి ఆధ్వర్యంలో శివాజీ జయంతి సందర్భంగా కొండమల్లేపల్లి పట్టణంలో శోభాయాత్రను అంగరంగ వైభవంగా డప్పు చప్పులతో, కోలాట బృందాలతో కాషాయ జెండాల మధ్యలో కొండమల్లేపల్లి పట్టణ%శీ% మొత్తం శోభాయాత్ర ఘనంగా నిర్వహించడం జరిగింది. ట్రాలీ బండిపై ఏర్పాటు చేసిన చత్రపతి శివాజీ విగ్రహం దగ్గర సుహంక్ష అనే అమ్మాయిని తయారుచేసి కూర్చోబెట్టడం చూపరులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా వచ్చిన కొండమల్లేపల్లి ఎస్సై రామ్మూర్తి గారు జెండా ఊపి శోభాయాత్రను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవరకొండ అసెంబ్లీ కన్వీనర్ ఎటి కృష్ణ గారు పాల్గొని శివాజీ స్ఫూర్తిని ప్రతి ఒక్కరు కూడా ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ దేశం కోసం, ధర్మం కోసం అనే నినాదంతో ముందుకెళ్లాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో శివాజీ యువదళ్ సభ్యులు శేఖర్ యాదవ్ గారు, భూతరాజు భరత్ కుమార్, అంజియాదవ్, గోపి, అంజన్, మల్లేష్ యాదవ్, బావల సాయి, నాగరాజు నాయక్, సురేష్ నాయక్, నాని, మహేష్, ప్రవీణ్, చందు, ఉదయ్, మధు, నాగ, ఆకాష్, అంజి, సాయి, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయ 15 రోజుల హుండీ ఆదాయం

**రూ.1 కోటి,69 లక్షల,76 వేల,867 రూపాయలు.**

**(1,69,76,867 రూపాయలు)**

**బంగారం: 116 గ్రాముల 000 మిల్లి గ్రాములు**

**వెండి: 09 కిలోల 800 గ్రాములు**





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి
హుండీ లెక్కింపు నందు కార్యనిర్వహణాధికారి శ్రీ వినోద్ ఏసీ కార్యాలయ పరిశీలకులు శ్రీ సత్యనారాయణ ఏఈఓ లు పర్యవేక్షకులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు ఎస్పీఎఫ్ మరియు హోమ్ గార్డు సిబ్బంది భద్రతా ఏర్పాట్లు చూసారు. ఇట్టి హుండీ కౌంటింగ్ నందు శ్రీశివ రామకృష్ణ భజన మండలి సేవా పాల్గొన్నారు.

## గత సర్వేలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ కులానికి బదులుగా చూపించిన 5 కుల వృత్తులను సవరణ చేయాలని విజ్ఞప్తి

### రీసర్వే గడువును కనీసం నెల వరకు పొడిగించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి.. పోలాస నరేందర్ జిల్లా అధ్యక్షులు ఉమ్మడి బీసీ సాధికారిత సంఘం మాజీ అధ్యక్షులు రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మళ్లి ఈ నెల 16 నుండి 28 వరకు రీసర్వే చేపట్టుటకు నిర్ణయించి ఈ నెల 16 నుండి రీసర్వేను ప్రారంభించడం జరిగింది.
గత సర్వే పత్రంలో విశ్వబ్రాహ్మణ విశ్వ కర్మ కులానికి ఒకే కాలం బదులుగా 75,76,77,78,79 కాలాలను ఏర్పాటు చేసి విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ కుల వృత్తులైన కమ్మరి వడ్రంగి కంచరి శిల్పి అవుసుల వృత్తులను 5 కులాలుగా చూపించడం



జరిగింది ఇట్టి సర్వే పత్రంలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ కులానికి బదులుగా కులవృత్తులను 5 కులాలుగా చూపించారని ఇలా చూపించడం వలన విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ కుల జనాభా తగ్గి విశ్వబ్రాహ్మణులకు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా విద్యా ఉపాధి పరంగా సంక్షేమ కార్యక్రమాలలో తీవ్ర నష్టం జరుగుతుందని ప్రభుత్వానికి ఎన్ని విజ్ఞప్తులు చేసినా పట్టించుకోక పోవడం వలన హైకోర్టును ఆశ్రయించగా హైకోర్టు ప్రభుత్వ సర్వేలో కులానికి బదులుగా కుల వృత్తులు చూపించడాన్ని తప్పు పడుతూ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ కులానికి బదులుగా చూపించిన కులవృత్తులు తొలగించాలని హైకోర్టు తీర్పు నిచ్చెను హైకోర్టు ఇచ్చిన తీర్పును గౌరవించి ప్రస్తుతం చేపట్టుచున్న రీసర్వేలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ కులానికి బదులుగా చూపించిన కులవృత్తులను తొలగించి విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ కులాన్ని చేర్చి సవరణ చేయాలని రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం మాజీ అధ్యక్షులు ఉమ్మడికరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు రాష్ట్ర ప్రభుత్వంను కోరారు గత సర్వేలో కులానికి బదులుగా కులవృత్తులు గా నమోదైన సంఖ్య మొత్తాన్ని విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ కుల సంఖ్యగా చూపాలని రిసర్వేలో డోర్ లాక్ ఉన్న కుటుంబాలతో పాటుగా వలస కుటుంబాల వివరాలను రోడ్డు ప్రక్కన నివాసం ఉంటున్న వారి కుటుంబ వివరాలను మరియు సంచార జాతుల వారి వివరాలను కూడ సేకరించాలని అందుకుగాను సర్వే గడువును నెల రోజులకు పొడిగించాలని ప్రభుత్వాన్ని నరేందర్ కోరారు సమావేశం లో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ జిల్లా సంఘం నాయకులు వేములవాడ రాజశేఖర చారి కనపర్తి సుధాకర్ కాసర్ల భాస్కర్ మొగులోజు సత్యం తదితరులు పాల్గొన్నారు.

# ఛత్రపతి శివాజీ చిత్రపటానికి నివాళులు అర్పించిన టిపిసిసి అధ్యక్షుడు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

ఛత్రపతి శివాజీ నీ ప్రతి యువకుడు ఆదర్శంగా తీసుకోవాలని టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. బుధవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారానికి హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా చత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, జైహిరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షట్కార్, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్రావు పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాసరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డిలు ఛత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఎస్సీ హాస్టల్‌లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు చేసిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద

### నిర్వహణలో నిర్లక్ష్యంపై విచారణ చేసి నివేదిక సమర్పించాలని డిఎస్సిడిఓ కు ఆదేశాలు జారీ

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త



చదువుతోనే సమాజంలో తగిన గుర్తింపు లభిస్తుందని కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని చదివినప్పుడే ఆశించిన ఫలితాలు వస్తాయని పేర్కొన్నారు. బుధవారం హనుమకొండ రాం నగర్ ప్రభుత్వ ఎస్సీ బాలికల కళాశాల వసతిగృహాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. వసతిగృహాన్ని సాయంత్రం 5 గంటలకు చేరుకొని రాత్రి 8.30 గంటల వరకు విద్యార్థులతో గడిపి వారి మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. విద్యార్థులతో హాస్టల్‌లోని వంటగది, వంట చేసే తీరును, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రిజిస్టర్ లను పరిశీలించి సక్రమంగా నిర్వహించకపోవడం,వాడెన్ 24 గంటలు అందుబాటులో ఉండడం లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ డిఎస్సిడిఓ ను విచారణ నిర్వహించి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. కుక్ ఆరు గంటలకే రాత్రి భోజనం వండుతుందని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా కుక్ పై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రభుత్వ ఎస్సీ బాలికల కళాశాల వసతి గృహాన్ని రాంనగర్ నుండి వరంగల్కు మార్చాలని విద్యార్థులు కలెక్టర్ ను కోరాగా ఆ దిశగా చర్యలు తీసుకోవాలనల్ని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.డిప్యూటీ సీఈఓ ను ప్రత్యేక అధికారిగా నియమించి హాస్టల్ లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తీర్చి దిద్దాలని కలెక్టర్ ఆదేశించారు.అనంతరం విద్యార్థులతో కలిసి కలెక్టర్ రాత్రి భోజనం చేశారు. విద్యార్థులకు ఎక్జామ్ ప్యాడ్ లు అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలు, అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నతస్థాయికి ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఈఓ వాసుమతి , హాస్టల్ వార్డెన్ హరిత తదితరులు పాల్గొన్నారు.

# నేడు గ్రామీణ స్థాయి క్రీడాకారులే. రేపటి అంతర్జాతీయస్థాయి క్రీడాకారులు :ప్రముఖ వైద్యురాలు, గైనిక్ సర్జన్ డాక్టర్ గ్రీష్మ

### ముఖ్య అతిథులకు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికిన నిర్వాహకులు మహమ్మద్, మతీన్.



ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో ఫిబ్రవరి 19.::

నేడు గ్రామీణ స్థాయి క్రీడాకారులే రేపటి అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులని, భవిష్యత్తులో భారత్ తరపున ఆడే విధంగా కృషి చేస్తూ...ఈ క్రీడల్లో రాణిస్తూ పలు క్రీడాకారులకు ఆదర్శంగా నిలువాలని ప్రముఖ గైనిక్ సర్జన్ డాక్టర్ గ్రీష్మ అన్నారు. బుదవారం ఖమ్మంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో రాజీవ్ గాంధీ మెమోరియల్ 17 వ ట్రోఫీ టోర్నమెంట్‌లో సింగరేణి, కొత్తగూడెం రూరల్ జట్ల మ్యాచ్ ను టాస్ వేసి, క్రీడాకారులను పరిచయం చేసుకుని క్రీడలను ఆమె ప్రారంభించారు.గ్రామీణ స్థాయి క్రీడాకారులు తన క్రీడా నైపుణ్యతను చాటుతూ.. భవిష్యత్ లో మన దేశం తరపున ఆడాలని ప్రముఖ వైద్యురాలు గైనిక్ సర్జన్ డాక్టర్ గ్రీష్మ ఆకాంక్షించారు..

యువత క్రీడల్లో రాణిస్తూ వారి తల్లిదండ్రులకు, తెలంగాణ రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని, క్రీడల్లో క్రీడాకారులు గాయాలపాలు కాకుండా జాగ్రత్తలు పాటిస్తూ క్రీడాస్ఫూర్తితో ఆడాలని ఆమె కోరారు.తొలుత ముఖ్యఅతిథులకు క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు మహమ్మద్ మతీన్, జర్నలిస్ట్ జానిపాషా, సీనియర్ క్రీడాకారిణి అంజలి పుష్పగుచ్ఛ%శీ% అందజేసి స్వాగతం పలికారు. గెలుపొందిన విజేతలకు బాబురావు జ్ఞాపకార్థంగా రూలింగ్ ట్రోఫీ అందజేయ బడుతుందని మతీన్ పేర్కొన్నారుతెల%శీ%గాణ జిల్లాల క్రికెట్ అసోసియేషన్ సౌజన్యంతో జరిగే టోర్నమెంట్ కు నిర్వాహకులు మహమ్మద్ మతీన్ ను డాక్టర్ గ్రీష్మ ప్రత్యేకంగా అభినందించారు. ఈమేరకు నిర్వాహకులు మతీన్ డాక్టర్ గ్రీష్మ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.. ఈకార్యక్రమంలో క్రీడాకారులు రాజేష్ , భరత్, లింగేష్, రాజా రమేష్, యువ ఏంపైర్లు తదితరులు పాల్గొన్నారు..

క్రీడా పోటీల వివరాలు..

కిన్నెరసాని పాల్వంచ జట్టుపై..కొత్తగూడెం జట్టు గెలుపు.

టాస్ గెలిచిన కిన్నెరసాని పాల్వంచ టీమ్ తొలుత బ్యాటింగ్ చేసి 16 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 130 పరుగులు చేశారు కెప్టెన్ గా బాధ్యతలు వ్యవహరించిన భైరవ్ సర్కార్ 20 బంతుల్లో 35 పరుగులు చేశారు.తరువాత బ్యాటింగ్ చేసిన కొత్తగూడెం రూరల్ జట్టు 14 ఓవర్లలో 133 పరుగులు చేసి విజయాన్ని సాధించారు.బెస్ట్ బౌలర్ గా నిలిచిన అశోక్ 4 ఓవర్లలో 26 పరుగులు ఇచ్చి 5 వికెట్లు తీసుకున్నారు.


స్టార్ పెర్ఫామేర్ నవీన్ 20 బంతుల్లో 4 ఫోర్లు 1 సిక్స్ తో 29 పరుగులు చేశారు

శ్రీనివాస్ 24 బంతుల్లో 29 పరుగులు చేశారు .

# మాకు న్యాయం చేయమంటే మాపై పోలీస్ కేస్ పెడతానని బెదిరిస్తున్న కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలి

### - గాంధారికి చెందిన బంజ నాగయ్య వారసులు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

మా వంశపార్యం పరంగా వస్తున్న స్థలాన్ని అక్రమంగా వెంచర్ వేస్తుండగా బంజ నాగయ్య మనమలమైన బంజ శంకరప్ప, బంజా సంగప్ప, బంజ రాజప్పలం తమ స్థలం సర్వేనెంబర్ మూడులో ఇతరులు అక్రమంగా వెంచర్ చేస్తున్నానని అవి వెంచర్కు పర్మిషన్ ఉందా లేదా అని పర్మిషన్ లేకుంటే దాని నిలిపివేయాలని కార్యదర్శిని కోరగా మా పైనే పోలీస్ కేసు పెడతానని గాంధారి కార్యదర్శి నాగరాజు మమ్మల్ని బెదిరిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మా స్థలాన్ని ఇతరులు మా స్థలం కాదని అంటుండగా అట్టి స్థలంలో మేము గతంలో భావితవ్వకొని పంటలు పండించుకున్నామని ఆ విషయం గ్రామస్తులకు తెలుసని ఇట్టి విషయాన్ని అధికారులను పలుకుబడి కలిగిన వ్యక్తులు తప్పుడుతో పట్టిస్తూ ఉండడంతో మాకు తెలిసిన వారితో ఆర్టిఐ ద్వారా సమాచారం కోరగా ఆ వెంచర్కు ఎలాంటి పర్మిషన్ ఇవ్వలేదని సదర్ కార్యదర్శి ఆర్టిఏ లెక్కలో పేర్కొన్నారు అన్నారు. పర్మిషన్ లేని స్థలంలోని ప్లాట్లను ఎవరు కొనవద్దు అమ్మ వద్దని బోర్డు పెట్టాలని, హద్దురాలను తొలగించాలని కార్యదర్శిని కోరగా మాపైన పోలీస్ కేసు పెడతానని బెదిరిస్తున్నాడు అన్నారు. మేము ప్రభుత్వ అధికారులను కోరేది ఒక్కటే మా స్థలంలో వీరు వెంచర్ వేసి ప్లాట్లు విక్రయిస్తే ఆ తర్వాత ఆ ఫ్లాట్లకోన్న పేద ప్రజలు ఇబ్బందుల గురి అవుతారని అలా జరగకుండా ఉండేందుకే ముందస్తుగా ప్రభుత్వ అధికారులు అక్కడ బోర్డు ఏర్పాటు చేయాలని కోరడం జరిగిందన్నారు. మాకు బుధవారం రోజున ఎంక్వైరీ కి వస్తున్నాము మీరు రండి అని డిఎల్పిఓ డిపిఓ కి చెప్పాడని మాకు శనివారం తప్ప మరో రోజు డిఎల్పిఓ ఫోన్ చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గాంధారి గ్రామపంచాయతీ కార్యదర్శి నాగరాజు మా ఒకరి స్థలం పైన ఇలా వ్యవహరించారా లేక ఇతర స్థలాలపై కూడా ఇలాగే వ్యవహరించారని అధికారులు సవివరంగా విచారణ చేయాలని ఈ సందర్భంగా కోరుతున్నామన్నారు. కార్యదర్శి నాగరాజ్ తప్పుడు అసెస్మెంట్ నెంబర్ లిస్టు ఫ్లాట్లు రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి అవకాశం కల్పిస్తున్నాడని మాకు తెలిసిందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. మాకు జరుగుతున్న అన్యాయంపై బుధవారం కామారెడ్డి జిల్లా కలెక్టర్కు, ఇలా పంచాయతీ అధికారికి వినతి పత్రం సమర్పించడం జరిగిందన్నారు. తప్పుడు అసెస్మెంట్ నెంబర్ ఇచ్చిన దానిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి తమకు న్యాయం చేయాలన్నారు.

# సంపన్నుల కోసం ప్రవేశపెట్టిన బిజెపి బడ్జెట్‌ను ప్రతిఘటించండి వామపక్ష పార్టీల పిలుపు

### భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో నిరసన ప్రోగ్రామ్






భద్రాచలం టు నీలగిరి వార్త

దేశంలో పెట్టుబడుదారుల కోసం కార్పొరేట్ శక్తుల కోసం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను నిరసిస్తూ 9 వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఇచ్చిన పిలుపులో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో నిరసన కార్యక్రమంలో మాట్లాడుతున్న నాయకులు

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎం ఎల్ ఏ కూనంనేని సాంబశివరావు,

%జూ×% జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా,

సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వరరావు,

సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కొత్తగూడెం ఎస్ డి ఎల్ సి కార్యదర్శి కందగట్ల సురేందర్,

సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు,

సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా మాస్ లైన్ డివిజన్ కమిటీ నాయకులు పెద్దబోయిన సతీష్,

తదితరులు పాల్గొని మాట్లాడుతూ

దేశంలో 200 మంది శతకోటేశ్వరులపై నాలుగు శాతం సంపద పన్ను ప్రవేశపెట్టాలి కార్పొరేట్ పన్ను పెంచాలి వ్యవసాయ ఉత్పత్తులకు కనీసం మద్దతు ధరను హామీ కల్పించాలి, భీమా రంగంలో

100% ఎఫ్ డి ఐ ఉపసంహరించాలి. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు వారికి అప్పగించటం ఆపాలి. ఉపాధి హామీ నిధులు 50% కేటాయింపు పెంచాలి పట్టణాలకు వర్తింపచేయాలే ఆరోగ్య విద్య రంగాలను ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ఆహార సబ్సిడీ పెంచాలి ఎస్సీ ఎస్టీ రంగాలకు మహిళ శిశు సంక్షేమానికి కేటాయింపులు పెంచాలి.

కార్మికులకు కావాల్సిన హక్కులు బెనిఫిట్స్ తక్షణమే అందించాలి.

పెట్రోలియం ఉత్పత్తులపై సెస్సులు సర్ చార్జీలను తక్షణమే రద్దు చేయాలి.

తదితర విషయాలపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఈరోజు నిరసన కార్యక్రమం బిజెపి అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై నేతలు ఘాటుగా ధ్వజమెత్తారు. కార్పొరేటు శక్తుల కోసం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఇది కాకులను కొట్టి గద్దలకు వేసిన చందంగా పేదల పొట్టగొట్టి సంపన్న వర్గాలకు రాయితులు కల్పించడం మోడీ అమిత్ షా ఈ దేశాన్ని తెగ నమ్ముతూ కార్పొరేటు శక్తులకు పూడిగం చేసే విధంగా

దివాలా కోర్ విధానాలని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తుందని ఈ సందర్భంగా విమర్శించారు. దేశ వ్యాప్తంగా బిజెపి ఇందు పాసింజంతోటి దేశ సర్వసంపదలను పెట్టుబడుదారులకు దోచిపెడుతూ వారి దోపిడీకి దేశ సంపదను అప్పజెప్పటం దుర్మార్గమైన వైఖరి అని అన్నారు. బహుల జాతి సామ్రాజ్యవాద గుత్త ఆధిపత్యాలకు పెట్టుబడుదారుల కబంధ హస్తాల కింద దేశాన్ని తాకట్టు పెడుతున్న మోడీ అమీషా కుట్రాలను ప్రజలు దేశవ్యాప్తంగా తిప్పి కొట్టాలని ప్రతిఘటించాలని ఈ సందర్భంగా నేతలు పిలుపునిచ్చారు

ఇట్లు

వామపక్ష పార్టీలు

# బస్టాండ్‌లో చోరీలకు పాల్పడుతున్న కిలాడీ దంపతుల అరెస్ట్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.




రద్దీగా వున్న సమయాల్లో ఒంటరి మహిళలే లక్ష్యంగా చేసుకోని మహిళల మెడల్లో బంగారు అభరణాలు చోరీలకు పాల్పడుతున్న భార్యభర్తలను హనుమకొండ పోలీసులు బుధవారం అరెస్టు చేసారు. ఈ దంపతులను నుండి సుమారు ఏడు లక్షల యాబై వేల రూపాయల విలువగల 80.5 గ్రాముల బంగారు అభరణాలు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

ఈ అరెస్టుకు సంబంధించి హనుమకొండ ఏసిపి దేవేందర్ రెడ్డి వివరాలను వెల్లడిస్తూ వరంగల్ జిల్లా నర్సంపేట మండల కేంద్రంలోని వడ్డెర కాలనీని చెందిన భార్య భర్తలు బొంత జ్యోతి (30), బొంత కిషన్ (37) ఇరువురు రోజు వారి కూలీలుగా పనిచేసేవారు. దీని వలన వారికి వచ్చే అదాయం వారి ఇంటి ఖర్చులకు సరిపోకపోవడంతో పాటు, కొద్ది కాలంగా ఇరువురికి ఆరోగ్య సమస్యలు ఎదురొవ్వడంతో ఖర్చుల నిమిత్తం పరియచస్తుల వద్ద డబ్బును అప్పుగా తీసుకోవడం జరిగింది. తీసుకున్న అప్పును చెల్లించేందుకు వారికి వచ్చే అదాయం సరిపోకపవడంతో అప్పు ఇచ్చిన వారి నుండి ఒత్తిళ్ళు రావడం ఈ ఘరానా దంపతులు సులభంగా డబ్బు సంపాదించాలనుకున్నారు. ఇందుకోసం ఈ కిలాడీ జంట రద్దీగా వుంటే ఫ్లాట్‌ఫారంపై వున్న బస్సు ఎక్కె ఒంటరి మహిళా ప్రయాణికులే లక్ష్యంగా చేసుకోని చోరీ చేసేందుకు ఈ దంపతులు సిద్దపడ్డారు. చోరీలో భాగంగా ఈ ఘరానా దంపతులు పథకం ప్రకారం భర్త ముందుగా రద్దీగా ప్రయాణీకులు ఎక్కే ద్వారంలో ఎవరు ఎక్కకుండా బస్సు లోపలికి వెళ్ళేందుకు ఇబ్బంది పడుతున్నట్లుగా ద్వారంలో నిలబడి వుందే సమయంలో నిందితురాలు అయిన భార్య మహిళ మహిళల మెడల్లోని బంగారు అభరణాలు చోరీ చేసి అక్కడి తప్పించుకుని పారిపోయేవారు. ఇదే రీతిలో ఈ దంపతులు ప్రస్తుత ఫిబ్రవరి మాసంలో హనుమకొండ బస్టాండ్‌లో మూడు చోరీలకు పాల్పడి బంగారు అభరణాలు చోరీకి పాల్పడ్డారు. చోరీ చేసిన బంగారు ఆభరణాలను వారి ఇంటిలో భద్రపరిచేవారు.

ఈ చోరీలపై ఫిర్యాదులు నమోదు చేసుకున్న హన్మకొండ పోలీసులు ప్రత్యేక దర్యాప్తు టీంను ఏర్పాటు చేయడం జరిగింది. పోలీసులకు అందుబాటులో వున్న టెక్నాలజీని వినియోగించుకోని నిందితులను గుర్తించడం జరిగింది. ఈ రోజు ఉదయం ఈ కిలాడీ దంపతులు చోరీ సోత్తును హనుకొండలోని ఎద్కెనా బంగారు దుకాణంలో అమ్మేందుకు చౌరస్తాకు రావడంతో అక్కడే పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులకు ఈ దంపతులపై అనుమానంతో వారి వద్ద వున్న బ్యాగ్‌ను తనీఖీ చేయగా అందులో బంగారు అభరణాలు గుర్తించిన పోలీసులు వారి అదుపులోకి తీసుకొని విచారించగా నిందితులు పాల్పడిన చోరీలను అంగీకరించారు.

ఈ నిందితులను పట్టుకొవడంలో ప్రతిభ కబరిచిన హనుమకొండ ఇన్స్‌స్పెక్టర్ సతీష్, ఆడ్మిన్ ఎస్.ఐ అశోక్, డిటెక్టివ్ ఎస్.ఐ కిషోర్, హెడ్‌కానిస్టేబుళ్ళు రవూఫ్, నారాయణ, కానిస్టేబుళ్ళు మహేష్,వీరన్న, ఆశోక్, భాస్కర్, మహిపాల్‌ను ఏసిపి అభినందించారు.

# పట్టణ పోలీసు స్టేషన్ నందు ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాల కమాండ్ అండ్ కంట్రోల్ రూం ప్రారంభోత్సవం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

గురువారం నాటి ఉదయం 11 గం.లకు గౌరవ మల్టి జోన్ -%×%, ఐ జి పి అయిన చంద్ర శేఖర్ రెడ్డి, జిల్లా ఎస్పీ అయిన సింధు శర్మ,, ఏఎస్పీ చైతన్య రెడ్డి,అడిషనల్ ఎస్పీ నరసింహ రెడ్డి, పట్టణ పోలీసు స్టేషన్ నందు ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరా ల కమాండ్ అండ్ కంట్రోల్ రూం నీ ప్రారంభిస్తున్నారు.

# భద్రాచలం పట్టణంలో చైన్ స్నాచింగ్

భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణంలో చైన్ స్నాచింగ్ .పట్టణంలోని ఇందిరా మార్కెట్ రోడ్డులో గల కిరాణా దుకాణంలో వాటర్ బాటిల్ కొనడానికి వచ్చి షాప్ యజమానురాలు మెడలో 7 తులాల బంగారు గొలుసు లాక్కెళ్ళిన దుండగులు. 100కు డయల్ చేయడంతో సంఘటన స్థలానికి చేరుకుని విచారణ జరుపుతున్న పోలీసులు.

# గ్రామపంచాయతీ ఈవో నీ సస్పెండ్ చేయాలి

### మాజీ ఎంపీటీసీ చేగోండి శ్రీనివాసరావు డిమాండ్.

భద్రాచలం టౌన్ నీలగిరి వార్త



భద్రాచలం భగవాన్ దాస్ కాలనీలోని గత కొన్ని రోజులుగా కాలువ పూడి ఇళ్లల్లో వాడుకున్న మురికి నీరు రోడ్లమీదకి వస్తుందని నీళ్లు నిలువ ఉండటం వల్ల దుర్వాసన వెదజల్లుతున్నాయని మాజీ ఎంపీటీసీ చేగొండి శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా ఓ ప్రకటన ఆయన విడుదల చేస్తూ.. భగవాన్ దాస్ కాలనీలోని మురికి కాలువల పూడికను తీయడం పంచాయతీ ఈవో సిహెచ్ శ్రీనివాసరావు మర్చిపోయారని ఆయన ఎద్దేవా చేశారు. కాలువలు నిల్వ ఉన్న దుర్వాసన వెదజల్లుతుందని దోమలు పెరిగి డెంగు మలేరియా వంటి ప్రమాదకర వ్యాధులు సంభవిస్తున్నాయని ఒక మాజీ ప్రజాప్రతినిధిగా ఈవో దృష్టికి అనేక సార్లు తీసుకెళ్లిన పట్టించుకోవట్లేదని ఆయన పేర్కొన్నారు. ఒక మాజీ ఎంపీటీసీ ఫోన్ లిఫ్ట్ చేయకపోవడం బాధాకరమని ఇక సామాన్య ప్రజల సమస్యలు ఏం పరిష్కారం చేస్తారని ఆయన ప్రశ్నించారు. వేలాది రూపాయలు ఇంటి పన్నుల రూపంలో వసూలు చేస్తున్నారని కానీ ఎక్కడ సమస్య అక్కడ నే ఉంటుందని చెత్తాచెదారం తీసే పరిస్థితి లేదని ఆయన మండిపడ్డారు . ప్రజా సమస్యలు గాలికి వదిలేసి అంగు ఆర్భాటాలు చేస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు . ప్రజా సమస్యలు పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న పంచాయతీ ఈవో సిహెచ్ శ్రీనివాసరావును వెంటనే బదిలీ చేయాలని భద్రాచలం పట్టణానికి పనిచేసే అధికారిని నియమించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# 64 కేజీల గంజాయి స్వాధీనం



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

మణుగూరు హనుమాన్ టెంపుల్ వద్ద %వీ౨ 04 ఖీ౯% 7510 నెంబర్ గల టాటా సఫారీ కారులో అక్రమంగా తరలిస్తున్న 64 కేజీల గంజాయిని స్వాధీన పరచుకున్న మణుగూరు ఎక్సైజ్ శాఖ సిఐ రాజీరెడ్డి ఇతర అధికారులు... కారు తో పాటు వ్యక్తిని అదుపులోకి తీసుకున్న అధికారులు...

# ఖిలా వరంగల్‌లో శతాబ్దపు మహిళా మృతి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



వరంగల్ నగరంలోని ఖిల్లా వరంగల్ ప్రాంతానికి చెందిన శతాబ్ద మహిళ కందిమల్ల మల్లమ్మ 110 సంవత్సరాలు బుధవారం బుధవారం మృతి చెందారు. మల్లమ్మకు ముగ్గురు కొడుకులు ముగ్గురు కూతుర్లు వాళ్ళ పిల్లలతో 210 మంది కుటుంబ సభ్యులు ఉన్నారు.

# పొదిల పార్వతి కుటుంబానికి పొంగులేటి ప్రసాద్ రెడ్డి సంతాపం

ఖమ్మంనీలగిరి వార్త బ్యూరో ఫిబ్రవరి 19:



ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి పొదిల పాపారావు భార్య పొదిల పార్వతి ఈ నెల 18న అకాల మరణం చెందగా వారి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి బుధవారం వ రా వు ర్శిం చా రు. చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. ఆమె ఆత్మకు శాంతి కలగాలని దేవున్ని ప్రార్థించారు. ప్రసాద్ రెడ్డిని చూసి పొదిల పాపారావు కన్నీరు పెట్టుకోగా దగ్గరకు తీసుకుని ఓదార్చారు. వారి కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ హొమ్స్ శ్రీనివాస్ రెడ్డి, టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సభ్యులు ఉమ్మనేని కృష్ణ, షేక్ ఇమామ్, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, మందడపు నాగేశ్వరరావు, తాళ్లూరి రాము, విప్లవ్ , ప్రసాద్ , ఉపేందర్, సమీరా తదితరులు పాల్గొన్నారు.

# మండలానికో నమూనా ఇందిరమ్మ ఇల్లు....

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**మేస్త్రీలకు ఇంజనీరింగ్ నిపుణులతో కలెక్టరేట్ లో శిక్షణ అందించేందుకు ఏర్పాట్లు**

**ఇందిరమ్మ ఇల్లు గృహ మోడల్ నమూనా ఇల్లు నిర్మించేందుకు స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్**



ఖమ్మంనీలగిరి వార్త బ్యూరో రూరల్, ఫిబ్రవరి 19:



ఇందిరమ్మ ఇంటి నిర్మాణం ప్రజలందరికీ అందుబాటులో ఉండే విధంగా మండలానికో నమూనా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం ఖమ్మం రూరల్ మండలం తరుణిహాట్ ఆవరణలో ఉన్న ఖాళీ స్థలంలో ఇందిరమ్మ ఇండ్ల నమూనా ఇల్లు నిర్మించే స్థలాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల నమూనా ఇళ్ళు నిర్మాణం ప్రతి లబ్ధిదారులకు మంచి మంచి భరోసా ఇచ్చే విధంగా ఉండాలని అన్నారు. మండల ప్రజలు ఇక్కడకి వచ్చి నిర్మించిన ఇంటిని పరిశీలించి వారి స్థలాల్లో నిర్మించుకునేందుకు వీలుగా నమూనా ఇల్లు ఉండాలని తెలిపారు. స్వంత ఇల్లు, ప్రతి పేదవాని కల అని, అది నెరవేరే దిశగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ళు పద్ధతి ప్రకారం నిర్మించేందుకు మేస్త్రీలకు అవసరమైన శిక్షణను ఇంజనీరింగ్ నిపుణులతో అందించే విధంగా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ పరిశీలన సందర్భంగా హౌజింగ్ ఇఇ శ్రీనివాసరావు, పీఆర్ ఇఇ వెంకట రెడ్డి, ఖమ్మం రూరల్ మండల తహసిల్దారు రాంప్రసాద్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు




నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని. విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. అంబేద్కర్ చౌరస్తా నుంచి పోలీస్ స్టేషన్ వరకు యాత్ర కొనసాగింది.

# "భారతీయ న్యాయ సాహిత ప్రమాదకరమైన సెక్షన్ 106(1),(2) లను రద్దు చేయాలి"




హయత్ నగర్ నీలగిరి వార్త

రోడ్డు రవాణా రంగాన్ని రక్షించండి డిమాండ్ చేస్తూ హయత్ నగర్ ఆటో యూనియన్ నిరసన కార్యక్రమం. హయత్ నగర్ లోని కుంట్లూరు రోడ్డు అడ్డా వద్ద తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో నిరసన ధర్నా నిర్వహించడం జరిగింది . ఈ ధర్నాకు సిఐటియు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కీసరి నర్సిరెడ్డి, ట్రాన్స్పోర్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు రాములు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ నేడు దేశంలో భారతీయ న్యాయ సహితలో ప్రమాదకరమైన సెక్షన్ 106(1),(2) లను రద్దు చేయాలి రోడ్డు రవాణా రంగాన్ని రక్షించండి, రవాణా కార్మికులకు సామాజిక భద్రతా చట్టాన్ని రూపొందించాలని డిమాండ్ చేస్తూ ఈరోజు నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్మికుల డిమాండ్ ప్లే కార్డ్స్ తో నిర్వహించారు. ఎన్ వి యాక్ట్ 2019 ని రాష్ట్రంలో అమలు చేయొద్దు ఈ చట్టాన్ని ఉపసంహరించుకునే విధంగా కేంద్ర ప్ర మీద ఒత్తిడి చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు ప్రభుత్వమే ఆన్లైన్ యాప్ ఏర్పాటు చేసి తక్కువ కమిషన్ తో కార్మికులకు ఉపయోగపడే విధంగా తీసుకురావాలి కేరళ తరహా లో తెలంగాణ ప్రభుత్వం కూడా ప్రభుత్వం మీద ఆర్థిక భారం లేకుండానే చెయ్యాలి, రవాణా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి ఆటో క్యాబ్ బస్సు తదితర అన్ని రకాల ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ కార్మికులకు వర్తింప చేయాలి, నాలుగు లేబర్ కోడ్స్ ని, విద్యుత్ సవరణ బిల్లు రద్దు చేయాలి. ఇన్కమ్ టాక్స్ పరిధిలో లేని అసంఘటిత రంగ కార్మికులకు నెలకు 7500 జీవన భృతి చెల్లించాలి. నేషనల్ మానిటైజేషన్ పైప్ లైన్ పాలసీని రద్దు చేయాలి. ధరల పెరుగుదలను అరికట్టాలి ఆహార వస్తువులు మరియు నిత్యవసర వస్తువులపై జిఎస్టిని ఉపసంహరించాలి పెట్రోల్, డీజిల్, కిరోసిన్, వంటగ్యాస్ పై కేంద్ర ఎక్స్చేంజ్ సుఖాన్ని ఘననీయంగా తగ్గించాలి. ఆటో డ్రైవర్ల ఇన్సూరెన్స్ ఫిట్నెస్ ప్రభుత్వమే భరించాలి ప్రమాద బీమా రూపాయలు ఐదు లక్షలు ఆరోగ్యశ్రీ ద్వారా 10 లక్షల ఉచిత వైద్యం మొత్తం రవాణా కార్మికులకు వర్తింప చేయాలి తదిత రెడ్డి మైండ్లపై నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షులు నక్క అశోక్ గౌడ్ యూనియన్ నాయకులు గువ్వల రమేష్ రామన్ రామణంపల్లి యాదయ్య కుర్మా రాజు సిహెచ్ చిరంజీవి డి శ్రీహరి సదా శ్రీనివాస్ వెంకటేష్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# నైపుణ్యాభివృద్ధితో ఉపాధిలో మెరుగ్గా రాణించాలి: జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**అందించిన తోడ్పాటు అవకాశాలను ఉపయోగించుకొని పదిమందికి ఉపాధి ఇవ్వాలి**

**అద్బుతమైన రుచితో టీ బాగుంది చెల్లెమ్మ అంటూ కితాబుచ్చిన జిల్లా కలెక్టర్**

ఖమ్మంనీలగిరి వార్త బ్యూరో ఫిబ్రవరి -19:

ప్రజలలో నమ్మకం కలిగిస్తూ నాణ్యతను పెంచుతూ వ్యాపారాలను విస్తరించుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆకాంక్షించారు. ఖమ్మం రూరల్ మండలం వరంగల్ క్రాస్ లోని తరుణ్ హాట్ సమీపంలోని ఇందిరా మహిళా శక్తి స్త్రీ టీ స్టాల్ ను బుధవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సందర్శించారు. స్త్రీ టీ స్టాల్ నిర్వహకురాలుతో కలెక్టర్ ముచ్చటించారు. మంచి సెంటర్ లో టీ స్టాల్ పెట్టారు ఏలా నడుస్తుంది, ఇంకా ఏమైనా వ్యాపారం విస్తరించాలని ఉందా.. మేము అండగా ఉంటాం.. ధైర్యంగా ముందు అడుగు వేయాలని కలెక్టర్ భరోసా ఇచ్చారు. ఇక్కడ ఎన్ని రకాల టీ లు అమ్ముతున్నారు. ప్రస్తుత ఉన్న కాలాన్ని అనుగుణంగా ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకొని నాణ్యతను ఉంచుతూ, నమ్మకాన్ని పెంచుకోవాలని సూచించారు. నైపుణ్యాభివృద్ధితో స్వంత బలం మీద ఉపాధి పొందడమే కాక పది మందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని కలెక్టర్




ఆకాంక్షించారు. టీ స్టాల్ నిర్వహకురాలి కోరిక మేరకు కలెక్టర్ టీ సేవించారు. టీ అద్భుతమైన రుచితో బాగుంది చెల్లెమ్మ అంటూ కలెక్టర్ కితాబు ఇవ్వారు. మహిళలు ఆర్థికంగా బలపడాలనే సంకల్పంతో ఇందిరా మహిళా శక్తిలో భాగంగా స్త్రీ టీ స్టాల్స్, మిల్క్ పార్లర్, పాడి పశువుల యూనిట్ లు, బ్యాక్



యార్డ్ పౌల్ట్రీ, మైక్రో ఎంటర్ ప్రైజెస్, క్యాంటీన్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. నిరంతరం పర్యవేక్షణ చేస్తూ స్త్రీ టీ క్యాంటీన్ మంజూరు చేసి నిర్వాకులకు వ్యాపారంలో తోడుగా అధికారులు ఉంటున్నారని అన్నారు. యూనిట్ కేటాయించాక ఏ మేరకు లాభాలు ఉంటాయనే అంశంతో పాటు వాటి నిర్వహణ, లాభాలను పరిశీలిస్తున్నామని చెప్పారు.
మహిళలు స్వయం ఉపాధి పొందాలనే ఉద్దేశ్యంతో స్త్రీ టీ క్యాంటీన్లు ఖమ్మం బ్యాండ్ ఉండే విధంగా ఏర్పాటు చేశామని అన్నారు. ప్రభుత్వం తరపున యూనిట్ గ్రౌండ్ చేసి, స్థల గుర్తింపు, ఏమేం అమ్మాలి, నాణ్యతపై క్షుణ్ణంగా చర్చించి , శిక్షణ ఇప్పించాకే వారికి అర్థిక సహాయం అందిస్తున్నామని కలెక్టర్ తెలిపారు.

# పిల్లల సంరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు: జిల్లా కలెక్టర్

**చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 ప్రజలకు తెలిసేలా విస్తృత ప్రచారం చేయాలి**

**1098కు వచ్చే ఫోన్ కాల్స్ పూర్తి గోప్యంగా ఉంచాలి**

**మహిళా ఉద్యోగుల వేధింపుల నివారణ కోసం అంతర్గత కమిటీల ఏర్పాటు**

**జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ చివరి త్రై మాసిక పని తీరుపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**

ఖమ్మం, నీలగిరి వార్త బ్యూరో ఫిబ్రవరి 19

పిల్లల సంరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ చివరి త్రైమాసిక పని తీరుపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ మండల స్థాయిలో తప్పనిసరిగా చైల్డ్ ప్రొటెక్షన్ సంబంధించి సమావేశాలు జరగాలని, దీనికి సంబంధించి తహసీల్దార్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని తెలిపారు. చిన్న పిల్లలకు గుడ్ టచ్, బ్యాడ్



టచ్, హై స్కూల్ పిల్లలకు సామాజిక మాధ్యమాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పరిచయం లేని వ్యక్తులతో మాట్లాడకుండా ఉండటం వంటి వివిధ అంశాలపై అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. పిల్లలపై జరిగే మానసిక, శారీరక దాడుల నియంత్రణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పిల్లలపై సడెన్ గా గీతలు ఉండటం, ఎవరితో కల్వకపోవడం వంటి లక్షణాలు ఉంటే వారు దాడికి గురవడానికి అవకాశాలు ఉన్నాయని తెలిపారు. పిల్లల సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించే విధంగా వాట్సాప్ ద్వారా, గ్రామాల్లో చెత్త సేకరణ సమయంలో తల్లి తండ్రులకు అవగాహన కల్పించాలని అన్నారు.
1098 చైల్డ్ లైన్ నెంబర్ కు వచ్చే సమాచారం పూర్తి స్థాయిలో గోప్యంగా ఉంటుందని, చైల్డ్ లైన్ హెల్ప్ లైన్ కు వచ్చే ఫోన్ లు వెంటనే రిసీవ్ చేసుకోవాలని, ఈ హెల్ప్ లైన్ నెంబర్ అందరికి తెలిసేలా చూడాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అంగన్వాడీ సెంటర్, బస్ స్టాప్ వంటి ప్రభుత్వ భవనాలపై చైల్డ్ లైన్ హెల్ప్ లైన్ నెంబర్ తెలిసేలా పేయింటింగ్స్ వేయాలని అన్నారు. పిల్లలకు సంబంధించి ఎటువంటి సమస్య, దాడులు ఎదుర్కొంటున్న 1098 నెంబర్ కు ఫోన్ చేయవచ్చని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదివే విద్యార్థినులు ఫిర్యాదు చేసేందుకు వీలుగా ఒక కంప్లైంట్ బాక్స్ ఏర్పాటు చేయాలని, ఆ బాక్స్ ను రెగ్యులర్ గా మానిటర్ చేస్తూ వచ్చే ప్రతి ఫిర్యాదును పరిష్కరించాలని కలెక్టర్ తెలిపారు. మన చుట్టూ పిల్లలపై జరిగే దాడులు, ఆకృత్యాలు నిరోధించాలి అనే స్పృహ సమాజంలోని ప్రతి ఒక్కరికి రావాలని, మన చుట్టూ పిల్లలు ఎటువంటి దాడులకు గురవుతున్నట్లు అనుమానం వచ్చిన వెంటనే 1098 కు సమాచారం అందించాలని అన్నారు. అనాథలు, ఒకే పేరెంట్ ఉన్న పిల్లలు 10వ తరగతి చదివిన తర్వాత ఇంటర్, పాలిటెక్నిక్, ఐటిఐ కేంద్రాలలో విద్య కొనసాగించేలా కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. టీసీ జారీ చేసే సమయంలో ఎక్కడ చదివేందుకు జాయిన్ అవుతున్నారో పరిశీలించాలని అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు 100 మీటర్ల పరిధిలో ఎక్కడైనా మద్యం షాప్ ఉంటే నివేదిక అందించాలని, సంబంధిత షాప్ తరలించకపోతే లైసెన్స్ రద్దు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయం, ప్రైవేటు వర్క్ స్పేస్స్ లో మహిళా ఉద్యోగుల వేధింపులు నివారణ కోసం అంతర్గత కమిటీలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో డిసిపి నరేష్ కుమార్, జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. కళావతి బాయి, డి.ఎస్.సి.డి.ఓ. కస్తాల సత్యనారాయణ, ట్రైబల్ వెల్ఫేర్ ఉప సంచాలకులు ఎన్. విజయలక్ష్మి, డి.సి.హెచ్.ఎస్. డా. రాజశేఖర్, అర్డిఓలు నరసింహా రావు, ఎల్. రాజేందర్, అడిషనల్ డి.ఆర్.డి.ఓ. నూరొద్దీన్, విద్యా శాఖ సీఎంఓ రాజశేఖర్, డిఎంసిడిహెచ్ ఇడబ్ల్యు ఎస్డీ. సగ్రమిన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బ బారిన పడకుండా ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృత ప్రచారం చేయాలి

**ప్రతి తహసిల్దార్, మున్సిపల్, ఎంపిడిఓ కార్యాలయాల్లో చలివేంద్రాలు ఏర్పాటు**

**వడగాల్పుల నష్ట నియంత్రణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు**

**ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలి**

**వడగాల్పుల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై టాస్క్ ఫోర్స్ కమిటీతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**

ఖమ్మం, నీలగిరి వార్త బ్యూరో ఫిబ్రవరి -19:

వడదెబ్బ బారిన పడకుండా ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృత ప్రచారం కల్పించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో వడ గాల్పుల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి వైద్యశాఖ ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ జిల్లాలో ఎండ తీవ్రత అధికంగా ఉంటుందని, గత సంవత్సరం దాదాపు 45 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని కలెక్టర్ తెలిపారు. లేబర్ అధికారి, జిల్లా పంచాయతీ అధికారి, డిఆర్డీవో, రెవెన్యూ ఆధ్వర్యంలోఎండ తీవ్రతను ఎదుర్కొనే వల్నరబుల్ ప్రజల వివరాలు సేకరించాలని, అధికంగా ఎండలో పనిచేసే వృత్తుల వారీగా ఆ వివరాలు ఉండాలని కలెక్టర్ తెలిపారు. నిర్మాణ కార్మికులు, రోజువారీ కూలి, ఉపాధి హామీ కూలీలు, పారిశుధ్య కార్మికుల వివరాలు సేకరించాలని అన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని వడ దెబ్బ తగిలే హై రిస్క్ ఏరియాలు ఎక్కడ ఉన్నాయో గుర్తించాలని అన్నారు. వ్యవసాయ మార్కెట్ యార్డులో జరిగే వివిధ పంట కొనుగోలు నేపథ్యంలో రైతులకు, హమాలీ కూలీలకు, అక్కడి సిబ్బందికి వడదెబ్బ తగలకుండా ఏర్పాట్లు ఉండాలని, అవసరమైన టెంట్, త్రాగు నీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని కలెక్టర్ తెలిపారు. ఉపాధి హామీ పనులు జరిగే చోట అవసరమైన నీడ, కూలీలకు త్రాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో పెట్టాలని అన్నారు.
నీటి పారుదల శాఖ, పంచాయతీ, వివిధ శాఖల క్రింద జరిగే పనులు దగ్గర కార్మికులకు వడదెబ్బ తగలకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకునేలా చూడాలని అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్, ప్రతి తహసిల్దార్, మున్సిపల్, ఎంపిడిఓ కార్యాలయాల్లో చలి వేంద్రాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. అలాగే ప్రతి బస్ స్టాప్, రైల్వే స్టేషన్ వద్ద చల్లని త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు చేసేందుకు కార్యాచరణ రూపొందించాలని అన్నారు. ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు వడ దెబ్బ బారిన పడకుండా జాగ్రత్తలు వహించాలని, వీరి వద్ద, పంచాయతీ కార్యదర్శులు, వార్డ్ అధికారుల వద్ద కూడా ఓఆర్ఎస్ ప్యాకేట్లు ఉండాలని అన్నారు. రాబోయే వేసవి కాలంలో వడగాల్పుల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. నగరంలో ముఖ్యమైన కూడలీలు, ఆటో స్టాండ్ ల వద్ద చలి వేంద్రాలను ఏర్పాటు చేయాలని అన్నారు. నగరంలో ఉన్న పబ్లిక్ టాయిలెట్స్ మరమ్మతులు పూర్తిచేసి పూర్తి స్థాయిలో ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు. ఆర్టీసీ శాఖతో మాట్లాడి బస్ డ్రైవర్లు, కండక్టర్లకు వడదెబ్బకు గురికాకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. వడ గాల్పుల వల్ల వచ్చే ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. వేసవి కాలంలో ప్రతిరోజు నీరు త్రాగడం, గొడుగు తీసుకుని బయటికి రావడం, వేడి గాల్పులు వచ్చే సమయంలో ఇంట్లో ఉండటం వంటి వివిధ అంశాలను ప్రజలకు తెలియజేయాలని అన్నారు.
అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో తప్పని సరిగా ఫ్యాన్ ఉండేలా చూడాలని, విద్యుత్ సరఫరా లేని అంగన్వాడి భవనాలకు యుద్ధ ప్రాతిపదికన విద్యుత్ అందేలా చర్యలు చేపట్టాలని అన్నారు. మండల స్థాయిలో రెవెన్యూ, పోలీస్, ఆరోగ్య శాఖ అధికారులు సమావేశాలు నిర్వహిస్తూ వడదెబ్బ నివారణకు చర్యలు చేపట్టాలని అన్నారు. జిల్లాలోని ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఓఆర్ఎస్ ప్యాకేట్లు అందుబాటులో పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు. వడదెబ్బ తగిలిన వ్యక్తికి ఎటువంటి ప్రథమ చికిత్స అందించాలి, సమీప ఆసుపత్రికి ఎలా తరలించాలి అనేదానిపై ప్రణాళిక తయారు చేసుకోవాలని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ వడదెబ్బ నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై రూపొందించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో డిసిపి నరేష్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. కళావతి బాయి, డి.సి.హెచ్.ఎస్. డా. రాజశేఖర్, అర్డిఓలు నరసింహా రావు, ఎల్. రాజేందర్, డిపిఓ ఆశాలత, జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, అడిషనల్ డి.ఆర్.డి.ఓ. నూరువుద్దీన్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా. కె. వెంకట నారాయణ, విద్యా శాఖ సిఎమ్ఓ రాజశేఖర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# లౌకిక రాజ్య స్థాపకుడు ఛత్రపతి శివాజీ మహారాజ్

**శివాజీ మహారాజ్ 395వ, "జయంతి" శుభాకాంక్షలు తెలియజేస్తున్న పనికెర కృష్ణ బహుజన**

నీలగిరి వార్త





19 ఫిబ్రవరి 1630 లో “”శూద్రవర్ణం కుటుంబంలో జన్మించిన కారణంగా శూద్రుడికి ఈ దేశంలో కత్తి పెట్టే హక్కు లేదు కేవలం క్షత్రియ కులానికి ఉంది. కానీ ముస్లిం పాలకులు రావడంతో భారీగా కింది కులాలు కత్తి పట్టి.. కేవలం అంచెలంచెలుగా ఎదిగి, అన్నివిధ్యలు అవలీలగా నేర్చుకుని, రాటుదేలి.. రాజుగా/మహారాజుగా పట్టాభిషేకం పొందే చారిత్రక సమయం, సందర్భంలో.. శూద్రుడన్న ఏకైక కారణంతో విదేశీ ఆర్యబ్రాహ్మణ మనువాద మూలాలున్న వ్యక్తులు, శక్తులతో "రాజ్యాధిపతి/క్షేత్రపతి"గా పట్టాభిషేకానికి నోచుకోనివ్యక్తిగా చరిత్రపుటల్లో నిలిచిపోయి.. తరువాత, అనేకరకాల, విధాల పంచాయతీ నడుమ, అనేకులు సర్దినచ్చజెప్పి.. చివరాకరుకు వెలకట్టలేనంత వజ్రవైడుర్యాలు, అధిక మొత్తంలో డబ్బు ముట్టజెప్పినపిమ్మట.. ఎట్టకేలకు కాలిబొటనవేలితో తిలకందిద్దించుకొనే షరతు ఆధారంగా, ప్రాతిపదికగా పట్టాభిషేక “”మహాఘట్టం””” పూర్తిచేసుకొని.. అద్భుతమైన, అత్యద్భుతమైన పరిపాలనచేస్తూ.. అనాతికాలంలోనే ప్రజలందరి మన్ననలను విశేషంగా పొందుతూ.. పూర్తిస్థాయిలో స్థిరపడిపోతున్న, కుదుటపడుతున్న చారిత్రక సందర్భంలో.. రాజ్యపాలనను జీర్ణించుకోలేక, ఆ మనువాద కుట్రలకే బలై చంపబడ్డ “”రాజ్యాధిపతి శివాజీ మహారాజ్””” సాహెబ్ అని.. ఈ సందర్భంగా యావన్నంది నూటికి 90 శాతంగా, 95 శాతంగా మరియు 98 శాతంగా వుంటున్న నిజమైన మరియు స్వచ్ఛమైన భారతీయులు సహా "మహాజన సమూహం, నిమ్న సమాజం మరియు శూద్ర వర్ణం"తోపాటు అన్ని కులాల, మతాల, ప్రాంతాల.. వర్ణాల, వర్గాల అభ్యుదయ, ప్రగతిశీల, ప్రజాస్వామికవాద భావజాల వ్యక్తులు, శక్తులు మరియు జాతి ముద్దుబిడ్డలకు వాస్తవ చరిత్రను తెలియజేస్తూ.. “”రాజ్యాధిపతి/క్షేత్రపతి””” శివాజీ మహారాజ్ సాహెబ్ జయంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం.